ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -219 | పేజీలు - 12 | వెల - 03/- | బుధవారం 19 నవంబర్ 2025

# నేడు పుట్టపర్తిలో
## పర్యటించనున్న సీఎం , ప్రధాని మోదీ

**పుట్టపర్తిలో ప్రధాని మోదీతో కలిసి సత్యసాయి శత జయంతి వేడుకలకు హాజరు**

**కడప జిల్లా నుంచి 'అన్నదాత సుఖీభవ' రెండో విడత నిధుల విడుదల**

**46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి రూ.3,135 కోట్లు జమ**

**రైతులతో ముఖాముఖి, స్థానిక కేడర్‌తో సమావేశం కానున్న ముఖ్యమంత్రి**



**శ్రీ సత్యసాయి నవంబర్ 18 రిపబ్లిక్ న్యూస్.**
ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునేడు(నవంబరు 19) శ్రీ సత్యసాయి, కడప జిల్లాల్లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన రెండు కీలక కార్యక్రమాల్లో పాల్గొంటారు. పుట్టపర్తిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో కలిసి శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో పాల్గొననుండగా, కడప జిల్లాలో 'అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్' రెండో విడత నిధులను విడుదల చేయనున్నారు.మిగతా 2లో...

# హిడ్మా ఎన్‌కౌంటర్
### మావోయిస్టు అగ్రనేత



## ఆయన భార్యతో సహా ఆరుగురు మావోయిస్టులు హతం

**అతనిపై రూ. ఆరు కోట్ల రివార్డు.**

**ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లిలో ఘటన**

**అమరావతి నవంబర్ 18 రిపబ్లిక్ న్యూస్.**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో మంగళవారం భద్రతా బలగాలు–మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో మోస్ట్‌వాంటెడ్ మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు మద్వి హిడ్మా మృతి చెందాడు. ఆయన భార్యతో కలిపి ఆరుగు రు హతమయ్యారు. మృతి చెందిన హిడ్మా సెంట్రల్ కమిటీ సభ్యుడు కాగా, ఆయన భార్య మడకం రాజే అలియాస్ రాజక్క డివిజన్ కమిటీ మెంబర్‌గా కొనసా గుతున్నారు. మృతి చెందినవారిలో చెల్లూరి నారాయణ అలియాస్ సురేశ్, టెక్ శంకర్, మల్లా, దేవే ఉన్నారు. నెలరోజులుగా భారీ కూంబింగ్ భద్రతా బలగాలు ఆపరేషన్ హిడ్మా పేరిట ప్రత్యేక






ఆపరేషన్ చేపట్టాయి. హిడ్మా కోసం గత నెలరోజులుగా భారీ కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. ఈ క్రమంలోనే మంగళవారం ఉదయం 6 గంటల నుంచి ఆ ప్రాంతం లో భద్రతా బలగాల కూంబింగ్ కొనసాగుతున్నట్లు ఏపీ డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా తెలిపారు.మిగతా 2లో...

## విజయవాడలో మావోయిస్టుల కలకలం...

**ఒకే భవనంలో 27 మంది నక్సల్స్ అరెస్ట్**

విజయవాడ శివార్లలో మావోయిస్టుల స్థావరం గుర్తింపు
కేంద్ర, రాష్ట్ర బలగాల జాయింట్ ఆపరేషన్‌లో 27 మంది అరెస్ట్
వారిలో 12 మంది మహిళలు, నలుగురు కీలక నేతలు



## కామన్‌వెల్త్ లర్నింగ్‌తో ఓపెన్ వర్సిటీ ఒప్పందం
### సిఎం రేవంత్ సమక్షంలో కుదిరిన అవగాహన

**హైదరాబాద్,నవంబర్ 18 రిపబ్లిక్ న్యూస్.**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ఎడ్యుకేషన్ అకాడమీ ఏర్పాటుకు కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్ తో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ అవగాహన ఒప్పందంతో ప్రముఖ డిజిటల్ విశ్వవిద్యాలయంగా ఓపెన్ వర్సిటీ అభివృద్ధి చెందనున్నది. బోధన, అభ్యాసం, పరిశోధనలను మెరుగుపరచడానికి అత్యాధునిక డిజిటల్ హబ్‌గా పనిచేస్తుంది. టెక్నాలజీ ద్వారా నాణ్యమైన విద్యను అందించనున్నది.మిగతా 2లో...



## జల్ సంచయ్ జన్ భాగీదారీ అవార్డులు
### అగ్రస్థానంలో నిలిచిన తెలంగాణ రాష్ట్రం
### కేంద్ర జలశక్తి శాఖ ప్రకటన





## నిందితులు, సాక్షులకు
# భద్రత కల్పించాలి

**టీటీడీ పరకామణి కేసు...**

**కీలక ఆదేశాలు జారీ చేసిన హైకోర్టు**

**ఏపీ సీఐడీ డీజీకి స్పష్టమైన ఆదేశాల జారీ**

**సీవీఎస్వో సతీశ్ కుమార్ అనుమానాస్పద మృతి నేపథ్యంలో కీలక పరిణామం**



తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పరకామణి చోరీ కేసులో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసుకు సంబంధించి విచారణకు హాజరైన టీటీడీ మాజీ సీవీఎస్వో సతీశ్ కుమార్ అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన విషయాన్ని పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం... కేసులోని నిందితులు, సాక్షుల భద్రతపై ఆందోళన వ్యక్తం చేసింది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న రవికుమార్‌తో పాటు ఇతర సాక్షులందరికీ పూర్తిస్థాయి భద్రత కల్పించాలని ఏపీ సీఐడీ డీజీని హైకోర్టు ఆదేశించింది. కేసు విచారణ ముగిసేంత వరకు వారికి ఎలాంటి హాని కలగకుండా రక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేసింది. విచారణ సమయంలో అనవసర ఇబ్బందులు తలెత్తకుండా, సాక్షుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించింది. పరకామణి చోరీ కేసు విచారణ జరుగుతున్న సమయంలోనే కొన్ని రోజుల క్రితం సతీశ్ కుమార్ మరణించడం తీవ్ర కలకలం రేపింది. మొదట అనుమానాస్పద మృతిగా నమోదైన ఈ కేసును, ఆ తర్వాత హత్య కేసుగా మార్చిన విషయం తెలిసిందే. ఈ పరిణామాల నేపథ్యంలో సాక్షుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ హైకోర్టు ఈ ఆదేశాలు ఇచ్చింది. కేసు తదుపరి విచారణను డిసెంబర్ 2వ తేదీకి వాయిదా వేసింది.

## ధాన్యం కొనుగోళ్లలో సరికొత్త రికార్డు..

**24 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి**

**రూ.560 కోట్లు జమ: మంత్రి నాదెండ్ల**

**రాష్ట్రవ్యాప్తంగా ముమ్మరంగా ధాన్యం కొనుగోళ్లు**

**ఇప్పటివరకు 2.36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ**

**24 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి రూ.560 కోట్లు జమ**

**వాట్సాప్ ద్వారా ధాన్యం విక్రయించే సరికొత్త సౌకర్యం**




## సర్,ఓట్ చోరీకి వ్యతిరేకంగా
# కాంగ్రెస్ పోరు

**ఢిల్లీ రామ్‌లీలా మైదానంలో డిసెబర్‌లో ర్యాలీ**

**మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన కాంగ్రెస్ భేటీలో నిర్ణయం**



న్యూఢిల్లీ,**నవంబర్ 18 రిపబ్లిక్ న్యూస్.**ఎస్ఐఆర్,ఓట్ చోరీకి వ్యతిరేకంగా ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో డిసెంబర్ ప్రథమార్ధంలో ర్యాలీ నిర్వహించాలని కూడా కాంగ్రెస్ నిర్ణయించింది. ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్ పక్రియ ప్రస్తుతం కొనసాగుతున్న రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల ముసాయిదా జాబితాలో ఎలాంటి అవకతవకలు మిగతా 2లో...

## ఉద్యోగాలకే మా ప్రాధాన్యం..

**రేడియేషన్ భయాలు లేవు: నారా లోకేశ్**

**ఏపీని ప్రపంచ స్థాయి ఏఐ హబ్‌గా మారుస్తామని వ్యాఖ్య**

**గూగుల్ డేటా సెంటర్ విలువ ప్రజలకు తెలుసన్న మంత్రి**



అమరావతి :**నవంబర్ 18 రిపబ్లిక్ న్యూస్.**
ఆంధ్రప్రదేశ్‌లోని తర్లువాడలో ఏర్పాటు చేయనున్న గూగుల్ డేటా హబ్ వల్ల రాష్ట్రంలో నిరుద్యోగులకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఈ ప్రాజెక్టుకు స్థానిక ప్రజల నుంచి వస్తున్న మద్దతును ప్రస్తావిస్తూ ఆయన ట్విట్టర్ వేదికగా స్పందించారు. తర్లువాడలో ఏర్పాటు కానున్న డేటా సెంటర్‌పై ఓ ప్రముఖ ఆంగ్ల పత్రిక ప్రచురించిన కథనాన్ని లోకేష్ తన ట్విట్టర్ ఖాతాలో పంచుకున్నారు మిగతా 2లో...

## పదిరోజుల పాటు
## వైకుంఠం ఏకాదశి దర్శనాలు

**డిసెంబర్ 30 నుంచి జనవరి 8వరకు అవకాశం**

**మొదటి మూడు రోజులు 300, శ్రీవాణి దర్శనాలు రద్దు**

**పరకామణి కేసులో కుట్రదారులను చేదించాలని తీర్మానం**

**టిటిడి బోర్డు సమావేశ వివరాలు వెల్లడించిన ఛైర్మన్**



తిరుమల,**నవంబర్ 18 రిపబ్లిక్ న్యూస్.**శ్రీవారి భక్తులకు శుభవార్త చెబుతూ తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది.. తిరుమల శ్రీవారి వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఈసారి పది రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనాలు కల్పించనున్నట్లు టీటీడీ ప్రకటించింది. డిసెంబర్ 30వ తేదీ నుండి వచ్చే సంవత్సరం జనవరి 8వ తేదీ వరకు భక్తులకుమిగతా 2లో...

# హిడ్మా ఎన్‌కౌంటర్

(మొదటి పేజీ తరువాయి)
ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టుల కదలికలపై సమాచారం నేపథ్యంలో కూంబింగ్ నిర్వహించినట్టు చెప్పారు. ప్రస్తుతం మావోయిస్టుల్లో ఉన్న మిగిలిన కీలక నేతల కోసం కూడా గాలిస్తున్నట్టు భద్రతా బలగాలు తెలిపాయి. ఘటనాస్థలి వద్ద అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్, డీఐజీ గోపీనాథ్ జెట్టి ఉన్నారు.

**హిడ్మా అలియాస్ సంతోష్ ఎవరు?**
ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లాలోని పూర్వాటి గ్రామంలో జన్మించిన హిడ్మా 17 ఏండ్ల వయసులోనే మావోయిస్టు ఉద్యమం వైపు ఆకర్షితుడై పార్టీలో చేరాడు. మురియా తెగకు చెందిన ఆయనకు ఆంగ్లం, హిందీ, గోండు, తెలుగు, కోయ, బెంగాలీ భాషల్లో ప్రావీణ్యం ఉంది. దండ కారణ్యంలో పార్టీ శ్రేణుల్ని ముందుండి నడిపించడంలో ఆరితేరాడు. భారీ దాడులకు వ్యూహ కర్తగా గుర్తింపు పొందాడు. బస్తర్ ప్రాంతంలో దళంలో కీలక సభ్యుడిగా మారాడు. చిన్నవయసులోనే మావో యిస్టు కేంద్ర కమిటీ సభ్యుడయ్యాడు. గెరిల్లా దాడుల వ్యూహకర్తగా పేరు సంపాదించుకున్నాడు. పీపుల్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ కమాండర్‌గా, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడిగానూ పనిచేశాడు.

**రూ.6 కోట్ల రివార్డు**
దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడిగా చేసిన హిడ్మా రెండు దశాబ్దాల్లో జరిగిన మావోయిస్టు కీలకదాడులకు సూత్రధారిగా గుర్తింపు పొందాడు. దంతేవాడ, సుక్మా పరిధిలో 30కి పైగా భారీ దాడులకు ఈయనే నేతృత్వం వహించారు. వీటిని దృష్టిలో ఉంచుకుని పలు రాష్ట్ర ప్రభుత్వాలు హిడ్మా పై రూ.6 కోట్ల వరకు రివార్డు ప్రకటించాయి.



**ఛత్తీస్‌గఢ్‌లోనూ ఎదురుకాల్పులు**
ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలోనూ ఎదురుకాల్పులు జరిగాయి. మంగళ వారం ఉదయం ఎర్రబోరు ప్రాంతంలో మావోయిస్టులు %-% భద్రతా బలగాల మద్య జరిగిన కాల్పుల్లో ఓ మావోయిస్టు మృతి చెందాడు. ఆ ప్రాంతంలో ఎదురుకాల్పులు కొనసాగుతున్నట్టు జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ తెలిపారు.

## విజయవాడలో మావోయిస్టుల కలకలం...

### ఒకే భవనంలో 27 మంది నక్సల్స్ అరెస్ట్

విజయవాడ నగర శివార్లలో మావోయిస్టుల కదలికలు తీవ్ర కలకలం రేపాయి. అత్యంత పకడ్బందీగా అందిన సమాచారంతో కేంద్ర, రాష్ట్ర బలగాలు సంయుక్తంగా చేపట్టిన భారీ ఆపరేషన్‌లో 27 మంది మావోయిస్టులు పట్టుబడ్డారు. కానూరు కొత్త ఆటోనగర్ ప్రాంతంలోని ఓ భవనాన్ని షెల్టర్‌గా మార్చుకుని కార్యకలాపాలు సాగిస్తున్న వీరిని అదుపులోకి తీసుకున్నారు. ఈ జాయింట్ ఆపరేషన్‌లో కేంద్ర బలగాలతో పాటు ఆక్టోపస్, గ్రేహౌండ్స్ దళాలు పాల్గొన్నాయి.

పోలీసు వర్గాల కథనం ప్రకారం, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఈ మావోయిస్టుల బృందం సుమారు పది రోజుల క్రితం విజయవాడకు చేరుకుంది. తాము కూలీ పనుల కోసం వచ్చామని స్థానికులను నమ్మించి, ఆటోనగర్‌లోని ఓ భవనాన్ని అద్దెకు తీసుకున్నారు. అయితే, వీరి కదలికలపై అనుమానం రావడంతో నిఘా వర్గాలు సమాచారం సేకరించాయి. దీని ఆధారంగా బలగాలు మంగళవారం తెల్లవారుజామున ఆ ప్రాంతాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకుని మెరుపుదాడి చేశాయి. ఈ ఆపరేషన్‌లో 12 మంది మహిళలు, నలుగురు కీలక స్థాయి నేతలతో పాటు 11 మంది మిలీషియా సభ్యులు, సానుభూతిపరులను అరెస్ట్ చేసినట్లు అధికారులు ధృవీకరించారు.
విచారణలో మావోయిస్టులు నగర శివార్లలో నాలుగు చోట్ల ఆయుధాలు, పేలుడు పదార్థాలతో కూడిన డంప్‌లను ఏర్పాటు చేసినట్లు కీలక సమాచారం లభించింది. దీంతో అప్రమత్తమైన బలగాలు ఆటోనగర్ పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టాయి. డంప్‌లను గుర్తించి స్వాధీనం చేసుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాయి. మరోవైపు, మావోయిస్టులకు ఆశ్రయం కల్పించిన భవన యజమాని గత నెలన్నరగా విదేశాల్లో ఉన్నట్లు తేలింది. దీంతో భవన వాచ్‌మేన్‌ను అదుపులోకి తీసుకుని పోలీసులు విచారిస్తున్నారు.
గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాలకే పరిమితమైన మావోయిస్టులు.. వ్యూహం మార్చి విజయవాడ వంటి కీలక నగరంలో స్థావరం ఏర్పాటు చేసుకోవడం భద్రతా వర్గాలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. నగరంలో ఉంటూ తమ కార్యకలాపాలను విస్తరించే ప్రణాళికలో భాగంగానే ఇక్కడికి వచ్చి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనతో విజయవాడతో పాటు పరిసర ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. అరెస్ట్ అయిన వారిని మరింత లోతుగా విచారించి, వారి నెట్‌వర్క్‌ను ఛేదించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు.

# నేడు పుట్టపర్తిలో

(మొదటి పేజీ తరువాయి)
సీఎం చంద్రబాబు ఇవాళ సాయంత్రమే హైదరాబాద్ నుంచి నేరుగా పుట్టపర్తికి చేరుకుని రాత్రికి అక్కడే బస చేస్తారు. రేపు ఉదయం 9:25 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయానికి రానున్న ప్రధాని నరేంద్ర మోదీకి ఆయన స్వాగతం పలుకుతారు. అనంతరం ఉదయం 10 గంటలకు ప్రధానితో కలిసి సాయి కుల్వంత్ హాల్‌లోని భగవాన్ శ్రీ సత్యసాయి మహా సమాధిని దర్శించుకుంటారు. ఆ తర్వాత శ్రీ సత్యసాయి హిల్ వ్యూ స్టేడియంలో జరిగే శత జయంతి ఉత్సవాల్లో ఇరువురు నేతలు పాల్గొంటారు.ప్రధాని మోదీకి వీడ్కోలు పలికిన అనంతరం, మధ్యాహ్నం 1:15 గంటలకు ముఖ్యమంత్రి కడప జిల్లా పర్యటనకు బయలుదేరుతారు. కమలాపురం నియోజకవర్గంలోని పెండ్లిమర్రికి చేరుకుని అక్కడ 'అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్' పథకం రెండో విడత నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజావేదిక నుంచి బటన్ నొక్కి రైతుల ఖాతాల్లోకి నిధులను జమ చేసి, అనంతరం ప్రసంగిస్తారు.ఈ రెండో విడతలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 46,85,838 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి రూ. 7,000 చొప్పున మొత్తం రూ. 3,135 కోట్లను ప్రభుత్వం జమ చేయనుంది. ఇప్పటికే ఈ ఏడాది ఆగస్టు 2వ తేదీన తొలి విడతగా అర్హులైన రైతులకు రూ. 7,000 చొప్పున ప్రభుత్వం అందించింది. తాజా విడతతో కలిపి ఈ పథకం ద్వారా రెండు విడతల్లో రైతులకు మొత్తం రూ. 6,309.44 కోట్ల ఆర్థిక ప్రయోజనం చేకూరుతోంది.పెండ్లిమర్రిలో నిధుల విడుదల కార్యక్రమానికి ముందు సీఎం స్థానిక గ్రోమోర్ ఎరువుల కేంద్రాన్ని సందర్శిస్తారు. అనంతరం రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకుంటారు. ప్రభుత్వ కార్యక్రమం ముగిసిన తర్వాత స్థానిక పార్టీ కేడర్‌తో సమావేశమై, రాత్రికి అమరావతికి తిరిగి రానున్నారు.

## జల్ సంచయ్ జన్ భాగీదారీ అవార్డులు

### అగ్రస్థానంలో నిలిచిన తెలంగాణ రాష్ట్రం
### కేంద్ర జలశక్తి శాఖ ప్రకటన

న్యూఢిల్లీ,**నవంబర్ 18 రిపబ్లిక్ న్యూస్.** జల్ సంచయ్ జన్ భాగీదారీ విభాగంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచింది. కేంద్ర జలశక్తి శాఖ ప్రకటించిన ఆరో జాతీయ జల అవార్డులు– 2024లో జాతీయ స్థాయిలో తెలంగాణ తొలి ర్యాంకును సాధించింది. కేంద్ర ప్రభుత్వం– 2024లో ప్రారంభించిన ఈ కార్యక్రమం కింద.. తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 5,20,362 పనులని పూర్తిచేసింది. జల్ సంచయ్ జన్ భాగీదారీ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన రాష్ట్రాలకు భారతదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం పురస్కారాలు ప్రదానం చేశారు. జల్ సంచయ్ జన్ భాగీదారీని ఉత్తమంగా అమలు చేసిన రాష్ట్రాలు, జిల్లాలు, స్థానిక సంస్థలకు కేంద్రప్రభుత్వం 100 అవార్డులను ప్రకటించింది. ఇందులో మూడు రాష్ట్రాలు, 67 జిల్లాలు, 6 మున్సిపల్ కార్పొరేషన్లు, ఒక పట్టణ స్థానిక సంస్థ, రెండు భాగస్వామ్య మంత్రిత్వ శాఖలు/విభాగాలు, రెండు పరిశ్రమలు, మూడు ఎన్‌జీఓలు, ఇద్దరు దాతలు, 14 మంది నోడల్ అధికారులు ఉన్నారు. క్షేత్రస్థాయిలో జల సంరక్షణలో ప్రజలు, సంఘాలు, కార్పొరేట్ సంస్థలను భాగస్వాములను చేసే లక్ష్యంతో ప్రారంభించిన ఈ కార్యక్రమం కింద.. రాష్ట్రాలను ఐదు జోన్లుగా విభజించారు. ప్రతి ఒక్కరూ కనీసం 10 వేల కృత్రిమ రీఛార్జి, స్టోరేజ్ నిర్మాణాలు చేపట్టాలని లక్ష్యంగా నిర్దేశిరచారు. ఇందులో రూఫ్‌టాప్ వాన నీటి సంరక్షణ, చెరువులు, కుంటలు, బావుల పునరుద్ధరణ కార్యక్రమాలను చేర్చారు. మంచి పనితీరు కనబరిచిన రాష్ట్రాలు, జిల్లాలు, మున్సిపల్ కార్పొరేషన్లను మూడు కేటగిరీలుగా విభజించి అవార్డులు ప్రకటించారు. మొదటి కేటగిరీలో ఎంపికైన వాటికి రూ.2 కోట్లు, రెండో కేటగిరీలో కోటి రూపాయలు, మూడో కేటగిరీలో రూ.25 లక్షల నగదు బహుమతి ప్రకటించారు. జిల్లాల విభాగంలో కేటగిరీ–1 కింద దక్షిణ జోన్ నుంచి మూడు జిల్లాలను ఎంపిక చేయగా.. ఆ మూడింటినీ తెలంగాణ రాష్ట్రం కైవసం చేసుకుంది. ఒక్కో జిల్లాకు రూ.2 కోట్ల చొప్పున మొత్తం రూ.6 కోట్ల నగదు బహుమతి అందజేసింది. ఆదిలాబాద్, నల్గొండ, మంచిర్యాల జిల్లాలు ఈ నగదు బహుమతిని సాధించాయి. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఏరియాలో జల సంరక్షణ చర్యలు చేపట్టినందుకు.. హైదరాబాద్ మెట్రో కార్పొరేషన్ నీటి సరఫరా, మురుగునీటి బోర్డు మున్సిపల్ కార్పొరేషన్ల విభాగంలో రెండో ర్యాంకు సాధించింది. రూ.2 కోట్ల నగదు బహుమతిని సొంతం చేసుకొంది. ఈ విభాగంలో కేటగిరీ–2లో వరంగల్, నిర్మల్, జనగామ, జిల్లాలు దక్షిణ జోన్‌లో తొలి మూడు స్థానాల్లో నిలిచి రూ.కోటి చొప్పున బహుమతి గెలుచుకున్నాయి.
కేటగిరీ–3లో భద్రాద్రి కొత్తగూడెం, మహబూబ్‌నగర్ 1, 3 ర్యాంకుల్లో నిలిచి.. రూ.25 లక్షల చొప్పున నగదు బహుమతి సొంతం చేసుకున్నాయి. ఆదిలాబాద్, జగిత్యాల, కామారెడ్డి, కుమురం భీం ఆసిఫాబాద్, మెదక్, నిర్మల్, నిజామాబాద్, సంగారెడ్డి జిల్లాలకు నోడల్ అధికారిగా వ్యవహరించిన కేంద్ర జల సంఘానికి చెందిన ఎ.సతీశ్‌కు కూడా అవార్డు దక్కింది.

# ధాన్యం కొనుగోళ్లలో సరికొత్త రికార్డు..

### 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి రూ.560 కోట్లు జమ: మంత్రి నాదెండ్ల

రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహిస్తున్నామని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. మంగళవారం నాటికి 32,793 మంది రైతుల నుంచి 2,36,284 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి, వారి ఖాతాల్లో రూ.560.48 కోట్లను జమ చేశామని తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ఇది 30 శాతం అధికమని ఆయన వెల్లడించారు. విజయవాడ రూరల్ కానూరులోని సివిల్ సప్లైస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ధాన్యం కొనుగోళ్ల పురోగతిని వివరించారు.
రైతులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడుతూ, నిజాయతీగా కొనుగోళ్లు జరుపుతున్నామన్నారు. క్షేత్రస్థాయిలో దాదాపు 16,000 మంది సిబ్బంది ఈ ప్రక్రియలో నిమగ్నమై ఉన్నారని, జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. గత ఏడాది ఇదే సమయానికి 1,81,885 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు జరిగిందని, ఈసారి ప్రణాళికాబద్ధంగా వ్యవహరించడం వల్లే కొనుగోళ్లు పెరిగాయని అన్నారు. ధాన్యం అమ్మిన వారిలో చిన్న, సన్నకారు రైతులతో పాటు 6,600 మంది కౌలు రైతులు కూడా ఉన్నారని వివరించారు.
ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో డబ్బులు చెల్లిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్నామని మంత్రి మనోహర్ తెలిపారు. ఈ ప్రక్రియను ఒక సవాలుగా తీసుకుని, దేశంలోనే తొలిసారిగా 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని గర్వంగా చెప్పారు. గుంటూరు జిల్లాకు చెందిన పత్తిపాటి సుబ్బారావు అనే రైతు ఖాతాలో 6 గంటల్లోనే రూ.2.08 లక్షలు, ఏలూరు జిల్లా భీమడోలుకు చెందిన నీలం త్రిమూర్తులు ఖాతాలో 5 గంటల్లోనే డబ్బులు జమ చేశామని ఉదాహరణగా పేర్కొన్నారు.
సాంకేతికతను వినియోగిస్తూ రైతులకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. దేశంలోనే మొదటిసారిగా వాట్సాప్ ద్వారా రైతులు తమ ధాన్యాన్ని ఏ రోజు, ఏ మిల్లుకు అమ్మాలో వారే నిర్ణయించుకునే వెసులుబాటు కల్పించామని తెలిపారు. 73373 59375 నంబర్‌కు 'హాయ్' అని సందేశం పంపితే, షెడ్యూల్ వివరాలు వాట్సాప్‌లోనే వస్తాయని, ఇప్పటివరకు 500 మంది రైతులు ఈ సేవలను వినియోగించుకున్నారని వివరించారు.
రానున్న అల్పపీడన తుపాను హెచ్చరికల నేపథ్యంలో రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి మనోహర్ హామీ ఇచ్చారు. రైతు భరోసా కేంద్రాల్లో 50 వేల టార్పాలిన్లను అందుబాటులో ఉంచామని, ఇప్పటికే 19 వేల టార్పాలిన్లను ఉచితంగా పంపిణీ చేశామని తెలిపారు. గోనె సంచుల కొరత లేకుండా 6.34 కోట్ల గోతాలను సిద్ధం చేశామన్నారు. ఈ సీజన్‌లో 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఎండీ ఎస్. ఢిల్లీ రావు కూడా పాల్గొన్నారు.

# ఉద్యోగాలకే మా ప్రాధాన్యం..

(మొదటి పేజీ తరువాయి)
రేడియేషన్ వంటి ఆందోళనలు ఉన్నప్పటికీ, స్థానిక ప్రజలు ఉద్యోగ, ఉపాధి అవకాశాలకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని ఆ కథనం పేర్కొంది. ఈ విషయాన్ని ఉటంకిస్తూ, గూగుల్ డేటా ప్రాజెక్టు విలువ ప్రజలకు తెలుసని లోకేశ్ అన్నారు.ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, రాష్ట్రంలో ప్రపంచ స్థాయి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) హబ్‌లను నిర్మించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ హబ్‌ల ద్వారా నూతన ఆవిష్కరణలు ఊపందుకుంటాయని, సాంకేతికంగా రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ లక్ష్యం కేవలం పెట్టుబడులను ఆకర్షించడమే కాదని, తద్వారా యువతకు ఉపాధి కల్పించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమని ఆయన పేర్కొన్నారు.

## 20న నితీశ్ ప్రమాణస్వీకారం

### సీఎం చంద్రబాబుకు ఆహ్వానం

అమరావతి,**నవంబర్ 18 రిపబ్లిక్ న్యూస్.**:బిహార్ రాజధాని పాట్నాలో జరిగే సీఎం నితీశ్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సీఎం చంద్రబాబుతోపాటు మంత్రి నారా లోకేశ్ హాజరుకానున్నారు.బిహార్ ముఖ్యమంత్రిగా నితీశ్ కుమార్ మరోసారి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అందుకు ముహూర్తం ఖరారు అయింది. సీఎం నితీశ్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరు కావాలని సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్‌లకు ఆహ్వానం అందింది. నవంబర్ 20వ తేదీన వీరు బిహార్ వెళ్లనున్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే తరఫున ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆ రాష్ట్ర పారిశ్రామికవేత్తలతో ఏర్పాటు చేసిన పలు సమావేశాల్లో మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు సంబంధించిన వివరాలను బిహార్‌లోని పారిశ్రామికవేత్తలకు మంత్రి లోకేశ్ ఈ సందర్భంగా వివరించారు. 243 అసెంబ్లీ స్థానాలు ఉన్న బిహార్ అసెంబ్లీకి రెండు విడతలుగా.. నవంబర్ 6, 11 తేదీల్లో పోలింగ్ నిర్వహించారు. ఈ ఎన్నికల ఫలితాలను నవంబర్ 14వ తేదీన లెక్కించారు. ఈ ఎన్నికల్లో బిహార్ ఓటరు ఎన్డీయేకు వరుసగా మరోసారి పట్టం కట్టాడు. జేడీ (యూ) అధినేత నితీశ్ కుమార్ మరోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారు. అందుకోసం రాజధాని పాట్నాలో ఏర్పాట్లు చకచకా సాగుతున్నాయి. ఈ సీఎం నితీశ్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి.. ఎన్డీయే భాగస్వామ్య పక్షాల పార్టీల అధినేతలు, మిత్రపక్షాలతోపాటు దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాతోపాటు ఆయన కేబినెట్ సహచరులంతా హాజరువుతారని సమాచారం. సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి భారీ ఎత్తున ప్రముఖులు వస్తుండడంతో.. పాట్నాలో భారీగా భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

### సర్,ఓట్ చోరీకి వ్యతిరేకంగా

## కాంగ్రెస్ పోరు

(మొదటి పేజీ తరువాయి)
జరిగినా దానిని వెంటనే పార్టీ నేతలు సవాలు చేయాలని కాంగ్రెస్ కోరింది. మంగళవారంనాడిక్కడ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన సమావేశంలో 12 రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల పార్టీ నేతలు, వర్కింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ పాల్గొన్నారు. కాంగ్రెస్ వర్గాల సమాచారం ప్రకారం, ఎస్ఐఆర్ పూర్తి భిన్నమైన స్వభావం కలిగి ఉందని, గతంలో ఈ పక్రియ చేపట్టినప్పుడు తీసుకున్న సమయంతో పోల్చుకుంటే చాలా తక్కువ వ్యవధిలో పూర్తిచేయాలనే ఆరాటమే కనిపిస్తోందని మెజారిటీ నేతలు సమావేశంలో అభిప్రాయపడ్డారు. తగినంత మంది బూత్ స్థాయి ఏజెంట్లను ఏర్పాటు చేసి వారికి శిక్షణ ఇచ్చినట్టు రాష్ట్రాల నేతలు పార్టీ అధిష్ఠానానికి వివరించారు. దీనిపై కేంద్ర నాయకులు స్పందిస్తూ, ముసాయిదా జాబితా నుంచి ఉద్దేశపూర్వకంగా ఎవరినైనా తొలగించినా, బోగస్ ఓటర్లను చేర్చినా వెంటనే అభ్యంతరాలు లేవనెత్తాలని పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశర చేసింది. బిహార్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యంతరాలను నమోదు చేయకపోవడం వల్లే ఓటర్ల జాబితా సరిగానే ఉందని, పార్టీలు ఎలాంటి అభ్యంతరాలు చెప్పలేదని ఎన్నికల కమిషన్ ప్రకటించుకున్నట్టు పేర్కొంది. బిహార్ తరహాలో కాకుండా ఈసారి ముసాయిదా జాబితాలో ఎలాంటి అవకతవకలు కనిపించినా లీగల్ టీమ్‌ల సాయంతో అభ్యంతరాలు తెలియజేయాలని, ÷నైల్ లిస్ట్ తర్వాత కూడా అప్పీల్స్ చేయాలని పార్టీ కేంద్ర నాయకులు సూచనలు చేశారు. రాహుల్ గాంధీ మాట్లాడుతూ, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఎస్ఐఆర్ ఎక్సర్‌సైజ్‌పై మానిటర్ చేసే మెకానిజం ఉన్నా చిన్న పార్టీలకు ఆ అవకాశం లేకపోవడాన్ని ప్రశ్నించారు. ఏ ఒక్కరు ఓటు కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత ఈసీపై ఉందని, దాన్ని పార్టీల మీద నెట్టేయకూడదని అన్నారు. బీజేపీ షాడోలో ఈసీ పనిచేయరాదని, ఓట్ల చోరీకి ఎస్ఐఆర్ పక్రియను ఆయుధంగా చేసుకోరాదని ఖర్గే అన్నారు.

# పదిరోజుల పాటు వైకుంఠం ఏకాదశి దర్శనాలు

(మొదటి పేజీ తరువాయి)
ఈ ప్రత్యేక దర్శనావకాశం అందుబాటులో ఉండనుంది. టిటిడి బోర్డు సమావేశ వివరాలను ఛైర్మన్ బిఆర్ నాయుడు మీడియాకు వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు భక్తుల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈసారి సాధారణ భక్తులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు టీటీడీ స్పష్టం చేసింది. పది రోజుల కాలంలో 182 గంటల దర్శన సమయం ఉండగా.. అందులో 164 గంటలు సాధారణ భక్తులకే ప్రత్యేకంగా కేటాయిస్తున్నట్లు టీటీడీ తెలిపింది. మొదటి 3 రోజులు రూ.300, శ్రీవాణి దర్శనాలు రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది.. వైకుంఠ దర్శనాల ప్రారంభయ్యే మూడు రోజులు రూ.300 దర్శనం, శ్రీవాణి దర్శనం రద్దు చేయబడ్డాయని.. జనవరి 2 నుండి టికెట్ కేటాయింపు ఉంటుందని ప్రకటించింది.. జనవరి 2వ తేదీ నుంచి 8వ తేదీ వరకు రూ.300 దర్శన టికెట్లు 15,000 వేల చొప్పున విడుదల చేయనున్నారు.. శ్రీవాణి దర్శనాలకు సంబంధించిన టికెట్లు 1,000 చొప్పున అందుబాటులో ఉంచుతారు.. ఈ టికెట్లు సాధారణ పద్ధతిలో ఆన్‌లైన్ ద్వారా జారీ అవుతాయి. మొదటి మూడు రోజులకు ఈ–డిప్ సిస్టమ్ ద్వారా అంటే, డిసెంబర్ 30, 31 మరియు జనవరి 1వ తేదీల దర్శనాలకు అనుమతి ఇస్తారు.. ఈ–డిప్ ద్వారా టికెట్లు కేటాయింపు జరుగుతుంది. నవంబర్ 27 నుంచి డిసెంబర్ 1వ తేదీ వరకు రిజిస్ట్రేన్ అవకాశం ఉంటుంది.. డిసెంబర్ 2న లాటరీ విధానంలో ఎంపికైన వారికి టోకెన్ల కేటాయిస్తారు.. టీటీడీ వెబ్‌సైట్‌తో పాటు.. మొబైల్ యాప్, వాట్సాప్ సిస్టమ్ ద్వారా కూడా రిజిస్ట్రేషన్, టోకెన్ కేటాయింపు పారదర్శకంగా జరుగుతుందని అధికారులు తెలిపారు. వైకుంఠ ద్వారా దర్శనం సందర్భంగా స్థానికులకు ప్రత్యేక కేటాయింపులు చేసింది టీటీడీ.. తిరుమల?తిరుపతి ప్రాంత భక్తులకు.. జనవరి 6, 7, 8 తేదీల్లో రోజుకి 5,000 టోకెన్లు కేటాయించ నున్నారు. ఈ ఏడాది వైకుంఠ దర్శనాల సందర్భంగా వీఐపీ బ్రేక్ దర్శనం, ప్రత్యేక దర్శనం ఏడు రోజులపాటు రద్దు చేయబడింది. అత్యవసరంగా వచ్చే ప్రముఖులకు మాత్రమే దర్శనం కల్పించబడుతుంది అని టీటీడీ స్పష్టం చేసింది.. క్యూలైన్‌లో నేరుగా నిల్చుని వచ్చే భక్తులకు కూడా వైకుంఠ ద్వార దర్శనం ఏర్పాట్లు చేస్తున్నట్లు టీటీడీ తెలిపింది. తిరుమలలో భారీ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉండటంతో టీటీడీ అన్ని ఏర్పాట్లు ముమ్మరం చేసింది. కాగా, వైకుంఠ ద్వారా దర్శనానికి ప్రతీ ఏడాది భక్తులు తిరుమలకు పెద్ద సంఖ్యలు తరలివచ్చే విషయం విదితమే. ఇకపోతే పరకామణి కేసులో దోషులను కఠినంగా శిక్షించాలని, ఎవ్వరినీ వదలరాదని బోర్డు కోరింది.తితిదే ధర్మకర్తల మండలి సమావేశంలో కీలక తీర్మానం చేశారు. పరకామణి చోరీ ఘటనపై మరోసారి పోలీసులకు ఫిర్యాదు చేయాలని, లోక్ అదాలత్‌లో రాజీ వెనుక కుట్రదారులను తేల్చేలా విచారణ జరపాలని తీర్మానం చేశారు. గతంలో నమోదైన కేసు పరిధి పరిమితంగా ఉండటంతోపాటు, ఇటీవల కాలంలోనూ మరికొన్ని చోరీ ఘటనల దృష్ట్యా మరో కేసు నమోదు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు తిరుమల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని తీర్మానించారు. అలాగే అమరావతిలో వేంకటేశ్వరాలయం శంకుస్థాపనలో సిఎం పాల్గొంటారని ఛైర్మన్ బిఆర్ నాయుడు తెలిపారు. ?

## కామన్‌వెల్త్ లర్నింగ్‌తో ఓపెన్ వర్సిటీ ఒప్పందం

(మొదటి పేజీ తరువాయి)
తెలంగాణలో విద్యా ప్రమాణాలు పెంచడంతో పాటు వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేసారు. రాష్ట్రంలోని యూనివర్సిటీలను బలోపేతం చేయడంతో పాటు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని ఒక నాలెడ్జ్ హబ్ గా తీర్చి దిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ మేరకు దాని సిఇవో అధ్యక్షుడు పీటర్ స్కాట్ కు ముఖ్యమంత్రి వివరించారు. ఈ సమావేశంలో కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్
అధ్యక్షుడు పీటర్ స్కాట్, ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు, వైస్ చాన్స్ లర్ ఘంటా చక్రపాణి, సిఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
బుధవారం 19 నవంబర్ 2025

## గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, ఆటల పోటీలు

### :-సి.వి.కృష్ణారెడ్డి (గ్రంథాలయ అధికారి)



**పాములపాడు నవంబర్ 18 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు లో 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఈరోజు గ్రంథాలయ అధికారి సి.వి.కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు ఇన్చార్జి హెచ్ఎం పి.హైమవతి సమక్షంలో వ్యాసరచన, వకృత్వ పోటీలు మరియు ఎంపీయుపి ఉర్దూ స్కూల్ లో హెచ్ఎం- బద్రున్నీసా బేగంల సమక్షంలో విద్యార్థిని, విద్యార్థులకు స్కిప్పింగ్, మ్యూజికల్ చైర్స్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీయుపి ఉర్దూ స్కూల్ ఉపాధ్యాయులు నిజాముద్దీన్, జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయులు శ్రీనివాసులు, రవీంద్ర నాయుడు, ద్రాక్షాయిని భాయి, భారతి, తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనడం జరిగిందని గ్రంథాలయ అధికారి సి.వి. కృష్ణారెడ్డి తెలిపారు.

## పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎంపీ బస్తిపాటి నాగరాజు

### పిల్లల ఉత్పత్తులు, ఆహార పదార్థాల్లో చెక్కర ప్రమాణాలపై మంత్రిత్వ శాఖలతో కమిటీ సమీక్ష



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 18)**
వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజా పంపిణి అంశాలపై న్యూఢిల్లీలో నిర్వహించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు పాల్గొన్నారు. స్టాండింగ్ కమిటీ చైర్మన్ కనిమొళి కరుణానిధి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది.కమిటీ సభ్యుడిగా సమావేశానికి హాజరైన ఎంపీ నాగరాజుతో పాటు కమిటీ సభ్యులు, వినియోగదారుల వ్యవహారాల శాఖ, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, ఎఫ్.ఎస్.ఎస్.ఏ.ఐ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.సమావేశంలో భాగంగా పిల్లల ఉత్పత్తులు మరియు ఇతర ఆహార పదార్థాలలో ఉండే చెక్కర కంటెంట్పై సవివర చర్చ జరిపి, వినియోగదారుల ఆరోగ్య రక్షణకు అవసరమైన చర్యలపై కమిటీ సూచనలు పొందినట్లు సమాచారం.

## సీఎం రిలీఫ్ ఫండ్ద్వారా ఆర్థిక సహాయం అందిస్తాం.

### సబ్ కలెక్టర్ భావన.



**ఓబులవారిపల్లె నవంబర్ 18 రిపబ్లిక్ న్యూస్.**
నందలూరు మండలం ఎర్ర చెర్లో పల్లి గ్రామపంచాయతీ చింతలగుంట ఎస్సీ కాలనీ నివాసి బల్లి మాహాలక్ష్మమ్మ కు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తామని సోమవారం బాధితురాలకు హామీ ఇచ్చారు వివరాల్లోకి వెళితే అక్టోబర్ 4వ తేదీ శనివారం విద్యుత్ ఘాతానికి ఇల్లు దగ్ధమైనది పంచాయతీ చింతలగుంట గ్రామంలో ఈ ఘటన జరిగినది బంగారు వెండి ఏసీ ఫ్రిడ్జ్ వాషింగ్ మిషన్ కొంత డబ్బు ఇంటిలోని విలువైన బట్టలు సామాన్లు సుమారు 50 లక్షల వరకు భారీ నష్టం ఆస్తి బూడిదపాలై రోడ్డున పడ్డామని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది విషయము తెలుసుకున్న అఖిల్ భారత అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు పొలం రెడ్డి మల్లికార్జున మాల మహానాడు యూత్ అధ్యక్షుడు మరియు ఆడుపూరు గురుకులపాఠశాల కమిటీ చైర్మన్ ఇరువురి మురళి సోమవారం బాధ్యతరాలతో కలిసి రాజంపేట సబ్ కలెక్టర్ బావ నాకు వినత పత్రం అందజేయగా ఆమె మానవతాల దృక్పథంతో స్పందించి సీఎం రిలీఫ్ కంద ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు

## పునగాని నరసింహులు భౌతిక కాయానికి నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్.



**ఓబులవారిపల్లె నవంబర్ 18 రిపబ్లిక్ న్యూస్.**
చిట్వేల్ మండలం మలేమార్పురం పంచాయతీ గురుగుపల్లి పల్లె వాస్తవ్యులు పునగాని నరసింహులు మృతి చెందిన విషయం తెలుసుకొని ఆయన భౌతికకాయానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ఉమ్మడి జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిముక్కారూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు ఈ పాల్గొన్నారుకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ బిజెపి పార్టీ స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## విస్తరణ పనులకు వేగం అవసరం

### కిడ్స్ వరల్డ్- బుధవారపేట బ్రిడ్జి రహదారి విస్తరణపై కమిషనర్ ఆదేశాలు



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 18)**
కర్నూలు నగరంలోని కిడ్స్ వరల్డ్ నుంచి బుధవారపేట బ్రిడ్జి వరకు రహదారి విస్తరణ పనులు మరింత వేగవంతం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. మంగళవారం నగరపాలక కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఈ దిశగా మార్గదర్శకాలు జారీ చేశారు.కమిషనర్ మాట్లాడుతూ రహదారి విస్తరణలో ప్రభావితమవుతున్న 180 ఆస్తుల్లో ఇప్పటివరకు 50 మంది యాజమానులు అవసరమైన పత్రాలు సమర్పించారని తెలిపారు. మిగిలిన యాజమానులు త్వరగా సహకరిస్తే విస్తరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తవుతుందని అన్నారు. ప్రభావితులకు టిడిఆర్ బాండ్ల జారీ, భవన నష్టం పరిహారం వంటి అంశాలను కూడా వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.సమీక్షలో ఆర్%బి ఎంఈ సునీల్, డిఈ ఫసిరాం, డిసిపి వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాషా, కార్పొరేటర్లు పరమేష్, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చోరీ కేసు ఛేదించిన కర్నూలు పోలీసులు - నిందితుడి అరెస్ట్

### 9.25 లక్షల విలువైన బంగారం, వెండి, నగదు రికవరీ - డిఎస్పీ బాబు ప్రసాద్



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 18)**
కర్నూలు జిల్లాలో చోటుచేసుకున్న దొంగతనం కేసును పోలీసులు వేగంగా ఛేదించి, నిందితుడిని అరెస్టు చేశారు. నిందితుడి నుండి 9 తులాల బంగారం, 55 తులాల వెండి, రూ.1 లక్ష నగదు వంటి మొత్తం రూ. 9.25 లక్షల విలువైన ప్రాపర్టీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ ఆదేశాల మేరకు, కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్ పర్యవేక్షణలో కోడుమూరు సిఐ తబ్రేజ్, సి.బెళగల్ ఎస్సై యు. వేణుగోపాల్ రాజు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ బృందంలో ఏఎస్సై నాగయ్య, హెడ్ కానిస్టేబుల్ తిమ్మప్ప, కానిస్టేబుళ్లు మల్లికార్జున, సుధాకర్, భాస్కర్, సుధర్షన్, సత్యరాజు పాల్గొన్నారు.ఫిర్యాదు నుంచి అరెస్ట్ వరకుసెప్టెంబర్ 25న సి.బెళగల్ మండలం తిమ్మందొడ్డి గ్రామానికి చెందిన తెలుగు చిన్న రెడ్డి తమ ఇంట్లో దొంగతనం జరిగిందని ఫిర్యాదు చేశారు. క్రైమ్ నెం. 155/2025 నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులుపాత నేరస్తులను విచారించడం,సీసీ కెమెరా దృశ్యాలను పరిశీలించడంద్వారా నిందితుడిని గుర్తించారు.నిందితుడు గిర్ని వెంకటేష్ (45), తిమ్మందొడ్డి గ్రామానికి చెందిన వాడని పోలీసులు తెలిపారు.అరెస్ట్ వివరాలుఈరోజు ఉదయం 11 గంటల సమయంలో సి.బెళగల్ నుండి చింతామానుపల్లి వెళ్తున్న రహదారి వద్ద గుట్టల నాగమ్మ గుడి సమీపంలో నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.రికవరీ తదుపరి చర్యలుడిఎస్పీ బాబు ప్రసాద్ వెల్లడించిన వివరాలు9 తులాల బంగారు ఆభరణాలు55 తులాల వెండిరూ. 1,00,000 నగదురికవరీ చేసినట్లు తెలిపారు.రికవరీ చేసిన ప్రాపర్టీని కోర్టు ద్వారా సంబంధిత యజమానులకు అప్పగించనున్నట్లు పేర్కొన్నారు.నిందితుడి వేలిముద్రలు సేకరించి, పాత కేసులపై విచారణ కొనసాగుతున్నట్లు చెప్పారు.ముద్దాయిని నేడు రిమాండుకు తరలిస్తున్నట్లు తెలిపారు.ప్రెస్ మీట్లో కర్నూలు డిఎస్పీతో పాటు కోడుమూరు సిఐ తబ్రేజ్, సి.బెళగల్ ఎస్సై వేణుగోపాల్ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలలో మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు





**మహానంది, నవంబర్ 18, (రిపబ్లిక్ న్యూస్)**
మహానంది క్షేత్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాల పై అవగాహన సదస్సును మహానంది ఎస్సై రామ్మోహన్ రెడ్డి మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. బీడీ ,సిగరెట్, గుట్కా, సారా, మద్యం, గంజాయి వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. వీటికి అలవాటు పడితే జీవితం సర్వనాశనం కావడమే కాకుండా విద్యలో కూడా రాణించలేరని, ఉన్నత చదువులు చదివే ఆస్కారం లేకుండా పోతుందన్నారు. ఉన్నత చదువులు చదివి, ఉన్నత ఉద్యోగాలు సంపాదించాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు. అప్పుడే తమను నమ్ముకున్న తల్లిదండ్రులకు న్యాయం చేయగలమని వారి ఆశయాలు నెరవేర్చగలమని వాటి వల్ల విద్యార్థులు తోపాటు, వారి తల్లిదండ్రులకు, అభ్యసించే పాఠశాలలకు మంచి పేరు వస్తుందని ఎస్సై రామ్మోహన్ రెడ్డి విద్యార్థులకు తెలియజేశారు. పేకాట తో పాటు ఆన్లైన్ బెట్టింగ్ వైపు విద్యార్థులు మొగ్గు చూపవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల హెడ్మాస్టర్ ఎన్ సత్యాలు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వాములవ్వాలి

### కమిషనర్ విశ్వనాథ్




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 18)**
మాదక ద్రవ్యాల రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతగా భావించి ముందుకు రావాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ పిలుపునిచ్చారు. మంగళవారం నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం భాగంగా కొండారెడ్డి బురుజు వద్ద ఉద్యోగులు, సిబ్బందితో కలిసి 'మాదకద్రవ్య రహిత సమాజం' కోసం ప్రతిజ్ఞ చేయించారు.








ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర సామాజిక న్యాయ సాధికారిత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న నషా ముక్త్ భారత్ అభియాన్ దేశం భవిష్యత్తు కోసం అత్యంత కీలకమైన ప్రాజెక్టు అని తెలిపారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే హానికర ప్రభావాలపై ప్రజలు, విద్యార్థుల్లో అవగాహన కల్పించడం, వ్యసనగ్రస్తులను గుర్తించి వారిని వ్యసనం నుండి విముక్తులను చేయడం ఈ అభియాన్ లక్ష్యమని చెప్పారు.యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి దేశ ప్రగతిలో పాత్ర పోషించాలని సూచిస్తూ మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ఉద్యోగులు కూడా వ్యసనాల దుష్పరిణామాలు ప్రజలకు తెలియజేసి 'ఆరోగ్య భారత్' నిర్మాణానికి కృషి చేయాలన్నారు.
కార్యక్రమంలో మేనేజర్ యన్. చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, ఆర్ఓ జునైడ్, కార్యదర్శి నాగరాజు, సూపరింటెండెంట్ సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

## పరిధి దాటి యాంటీ మైక్రోబియల్స్ వాడకం అనర్థదాయకం

### డాక్టర్ కె. చిట్టి నరసమ్మ





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 18)**
ఏ.యం.ఆర్ అవగాహనా వారోత్సవాలకు (18%-%24 నవంబర్) కేఎంసీ ప్రిన్సిపల్ శ్రీమతి డా. చిట్టి నరసమ్మ ప్రారంభించారు కర్నూలు: యాంటీ మైక్రోబియల్స్ను శాస్త్రీయ విధానాలకు విరుద్ధంగా, మితిమీరిన విధంగా వాడటం మానవ ఆరోగ్యం, జంతువుల ఆరోగ్యం, పర్యావరణంపై తీవ్రమైన ప్రభావం చూపుతుందని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ %ఁ% కర్నూల్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కె. చిట్టి నరసమ్మ తెలిపారు.మంగళవారం కర్నూలు మెడికల్ కాలేజ్ మైక్రోబయాలజీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ ఏఎంఆర్ అవగాహనా వారోత్సవాలను (నవంబర్ 18%-%24) ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ అనేది బ్యాక్టీరియా, వైరస్, శిలీంధ్రాలు, పరాన్నజీవులు అధికంగా మందులు వాడటం వల్ల మందులకు స్పందించే శక్తి కోల్పోయినప్పుడు ఏర్పడే పరిస్థితి. దీతో అంటు వ్యాధులకు చికిత్స కష్టతరం అవుతుంది. వ్యాధుల వ్యాప్తి, అనారోగ్యం, మరణశాతం పెరిగే ప్రమాదం ఉన్నందున యాంటీ మైక్రోబియల్స్ను అవసరమైనప్పుడే వాడాలి" అని తెలిపారు.సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య సంస్థలు, నిపుణులు ఏఎంఆర్ గురించి విస్తృత అవగాహన కల్పిస్తున్నాయని పేర్కొన్నారు. మందుల వాడకం అవసరం మేరకు, నిర్దిష్ట మోతాదు ప్రకారం మాత్రమే ఉండాలి. విచ్చలవిడిగా మందులు వాడటం అనివార్యంగా నష్టం చేస్తుంది అని హెచ్చరించారు.కె ఎం సి వైస్ ప్రిన్సిపల్ డా. రేణుకాదేవి వివరాలుఏఎంఆర్ పై అవగాహన పెంచే లక్ష్యంతో 18 నుండి 24 వరకు వివిధ కార్యక్రమాలు రూపొందించామని, విద్యార్థులు, వైద్యులకు అవగాహన కల్పించేలా ప్రత్యేక ఉపన్యాసాలు, ప్రదర్శనలు, సెమినార్లు జరుగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డా. సుధా కుమారి, గైనికాలజీ హెచ్ ఓ డి డా. సావిత్రి, ఫార్మసీ కాలేజ్ హెచ్ ఓ డి డా. రాజేష్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ డా. శివబాల, మైక్రోబయాలజీ ప్రొఫెసర్లు, అసోసియేట్ %ఁ% అసిస్టెంట్ ప్రొఫెసర్లు, పీజీలు, విద్యార్థులు పాల్గొన్నారు.





రిపబ్లిక్



# అంగరంగ వైభవంగా బాబా శతజయంతి వేడుకలు

## పురవీధుల్లో సత్యసాయి రథోత్సవం - వేల సంఖ్యలో పాల్గొన్న భక్తజనం











**శ్రీ సత్యసాయి ప్రతినిధి, నవంబర్ 18,(రిపబ్లిక్ న్యూస్)**

అసోసియేషన్ జనవాహిని మధ్య కోలాటాలతో, కళాబృందాలు, కీలు గుర్రాలు, డప్పు మంగళ వాయిద్యాలు, వివిధ దేవత మూర్తుల వేషధారణ, వేద మంత్రోచ్చారణ, రంగవల్లులు, సాయి నామస్మరణతో మా పురవీధులు మారు మ్రోగుతున్నాయి. మంగళవారం శతజయంతి ఉత్సవాల్లో భాగంగా రథోత్సవ వేడుకలను ప్రారంభించిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ హాజీ రత్నాకర్ దంపతులు, రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, సవితమ్మ, సత్తు కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి, పరిటాల సునీత, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ ఎంపీ మురళీమోహన్, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్,విష్ణువర్ధన్ రెడ్డి, సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు.

**వెండి రథంపై 9 కేజీల బంగారు సత్యసాయి విగ్రహం**

ప్రపంచ ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం పుట్టపర్తిలో సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలు ప్రభుత్వము సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ వర్గీయులు సమన్వయంతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా మంగళవారం పురవీధుల్లో సత్యసాయి బాబా రథోత్సవం నిర్వహించారు. వెండి రథంపై 9 కేజీల బంగారు సత్య సాయి బాబా విగ్రహ ఉత్సవ మూర్తిని పుర వీధుల్లో ఊరేగించారు. ముందుగా ప్రశాంత నిలయంలోని సాయి కుల్వంత్ హాల్లో సాయి బాబా మహా సమాధి వద్ద సత్యనారాయణ వ్రతం, వేణుగోపాల స్వామి సత్యసాయిబాబా లకు అభిషేకము, సీతారామ సమేత లక్ష్మణ ఆంజనేయ స్వాముల పూజా కార్యక్రమాలు భావించి వివిధ రకాల పుష్పాలు బంగారు ఆభరణాలతో అలంకరించి, అశేష జనవాహిని మధ్య వేద మంత్రోచ్చారణతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జయంతి ఉత్సవాలకు పురవీధులన్నీ పచ్చ తోరణాలతో రంగవల్లులతో అత్యంత సుందరీ కరణంగా తీర్చిదిద్దారు. హనుమాన్ కోడలు నుండి గోపురం వరకు వెండి రథంపై సత్యసాయి చిత్రపటాని నుంచి రథోత్సవాన్ని ప్రారంభించారు. గోపురం వద్ద నుంచి ప్రశాంతి నిలయంలో అభిషేక పూజా కార్యక్రమాలు అనంతరం సత్య సాయి బాబా బంగారు విగ్రహం ప్రతిమను వెండి రథం పై ఉంచి, వేణుగోపాలస్వామిని, సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయ స్వాముల విగ్రహాలను, వేద మంత్రాలతో వివిధ సంస్కృతిక కార్యక్రమాలతో డప్పు మంగళ వాయిద్యాల మధ్య సాయి నామస్మరణతో పురవీధులలో సాయినాధుని రథోత్సవం ఊరేగించారు. రథోత్సవంలో దేశ విదేశీ భక్తుల సాయి నామస్మరణలతో పురవీధులు మారుమ్రోగాయి. వెండి రథంపై స్వర్ణ విగ్రహ ఉత్సవ మూర్తి దర్శనం భక్తకోటిని ఆకట్టుకున్నాయి. రథోత్సవం వేడుకల్లో పాల్గొనడానికి దేశ విదేశాల నుంచి పుట్టపర్తికి విచ్చేసిన భక్తజనంతో పురవీధులన్నీ కిక్కిరిసిపోయాయి. స్వదేశీ విదేశీ భక్తులతో బారులు తీరిన జనంతో పుట్టపర్తి కిటకిటలాడుతోంది.

**రథాన్ని లాగిన ప్రముఖ ప్రజా ప్రతినిధులు**

రథోత్సవ వేడుకల్లో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మంత్రులు అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్, సవితమ్మ, ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి, పరిటాల సునీత, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ ఎంపీ మురళీమోహన్, సత్యసాయి సెల్ఫ్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ ఆర్జే రత్నాకర్,బిజెపి నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్, సత్య సాయి సెంట్రల్ ట్రస్టు సభ్యులు దేశ విదేశాలు భక్తులు పాల్గొని రథాన్ని లాగారు.



## 23న ' తోపుదుర్తి ' కుటుంబ వివాహానికి వైఎస్ జగన్ రాక

### వివాహ వేదిక, హెలిప్యాడ్ ప్రాంతాలను పరిశీలన



**అనంతపురం రాప్తాడు,నవంబర్ 18,(రిపబ్లిక్ న్యూస్):** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 23న రాప్తాడుకు రానున్నారు. రాప్తాడు సమీపంలో జరిగే మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సిపి సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సోదరుడు, వైఎస్సార్‌సిపి నాయకుడు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి కూతురి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించనున్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రానున్న నేపథ్యంలో మంగళవారం మాజీ సీఎం వైఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలశిల రఘురాం వివాహ వేదిక, హెలిప్యాడ్ పాంత్రాలను పరిశీలించారు. మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి, డీఎస్పీ వెంకటేశులు, సీఐ శ్రీహర్ష, కలిసి తలశిల రఘురాం పర్యటించారు. జాతీయ రహదారి నుంచి లింగనపల్లికి వెల్లేదారిలో బొమ్మేపర్తి సచ్చిదానందస్వామి ప్రవేశద్వారం సమీపంలో హెలిప్యాడ్ ఏర్పాటుకు పరిశీలించారు. ఇక్కడి నుంచి వివాహ వేదిక వద్దకు కారులో వెళ్లేలా పరిశీలించారు. అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున రానున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తుకుండా తీసుకోవాల్సిన చర్యలపై పోలీసు అధికారులతో చర్చించారు.

## అక్రమ లేఔట్ ను పరాశీలించిన మండల తహసీల్దార్



**అనంతపురం ఆత్మకూరు, నవంబర్ 18,(రిపబ్లిక్ న్యూస్):** మండల పరిధిలోని పి. యాలేరు గ్రామంలో కుడేరు ఆత్మకూరు రహదారి పక్కన ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమ లేవుట్ లో వెంచర్ వేసిన వాటిని పత్రికా కథనాలు ద్వారా తెలుసుకున్న మండల తాసిల్దార్ లక్ష్మణ్ నాయక్ పరిశీలించారు. ఇలా అనుమతి లేకుండా ఎక్కడ వెంచర్లను ఏర్పాటు చేయకూడదని వాటిని వెంటనే తొలగించి భూ యజమానులపై చర్యలు తీసుకోవాలని అక్కడ ఉన్న సిబ్బందిని ఆదేశించారు. అనంతరం లేఅవుట్ ను తొలగించి తదుపరి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వీఆర్వో జయప్ప, సచివాలయ సర్వేయర్ పవన్ కుమార్, గ్రామ ఔకరి సద్దానప్ప తదితరులు పాల్గొన్నారు

## గుత్తి కోట సంరక్షణ సమితి ఆధ్వర్యంలో

### బ్రాహ్మణ సంఘ ఉపాధ్యక్షుడు కె యస్ కె కి సన్మానం.



**గుత్తి నవంబర్ 18( రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుత్తి మండల గౌతమి గాయత్రి బ్రాహ్మణ నూతన ఉపాధ్యక్షుడు సునీల్ కుమార్ (కె యస్ కె) ను మంగళవారం కె ఎస్ కే టూషన్ సెంటర్ నందు గుత్తి కోట సంరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు విజయ్ భాస్కర్ చౌదరి మరియు సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ముందుగా పూలమాల వేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షులు విజయభాస్కర్ మాట్లాడుతూ గుత్తి పట్టణంలో కె ఎస్ కే విద్యా మీడియా రంగంలో రాణిస్తున్న సునీల్ కుమార్ కి గుత్తి మండల గౌతమి గాయత్రి బ్రాహ్మణ నూతన ఉపాధ్యక్షుడు గా నియమితులైన సందర్భంగా వారిని సన్మానించడం జరిగిందని , బ్రాహ్మణ సంఘ నాయకులతో కలిసి గుత్తి పట్టణంలోని దేవాలయాలను అభివృద్ధి చేయాలని, అర్చకులను మరింత ప్రోత్సహించాలని, బ్రాహ్మణుల అభివృద్ధికి పూజారుల సంక్షేమానికి కృషి చేయాలని,ఎంతోమంది బ్రాహ్మణులు గొప్ప మేధావులు అయి ఈ రోజున గొప్ప ఉన్నత స్థానాల్లో రాణిస్తున్నారని వారి బాటలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షులు విజయభాస్కర్,సభ్యులు నిజాం, స్నేహితులు ఎన్టీవీ రఫీ, జలీల్ పాల్గొన్నారు.

# మీకు ఏ కష్టం వచ్చినా ముందుంటా

## కార్యకర్తలు, నాయకులే నాకు ముఖ్యం... దగ్గుపాటి -ఘనంగా నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవం






**అనంతపురం ప్రతినిధి,నవంబర్18,(రిపబ్లిక్ న్యూస్):** తెలుగుదేశం పార్టీకి నాయకుల కంటే కార్యకర్తలే ముఖ్యమని.. వారికి ఏ కష్టం వచ్చినా నేను ముందు ఉంటానని.. ఎంత దూరమైనా వస్తానని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగర శివారులోని ఎంవైఆర్ ఫంక్షన్ హాల్ లో అర్బన్ నియోజకవర్గానికి సంబంధించిన నూతన క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీల ప్రమాణ స్వీకారం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా టిడిపి అబ్జర్వర్ కోవెలమూడి రవీంద్ర, కర్నూల్ అర్బన్ అథారిటీ చైర్మెన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, పలు కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా టిడిపి జెండాకు వందనం చేసి..పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నూతన క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం జరిగింది. 12 మంది క్లస్టర్లు, 12 మంది కో, 56 మంది యూనిట్ ఇంచార్జులు, 56 మంది కోయూనిట్ ఇంచార్జులు, 277 మంది బూత్ కమిటీ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ నూతన కమిటీల్లో ప్రమాణ స్వీకారం చేసిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కొన్ని కారణాలవలన అందరికీ అవకాశాలు రాకపోయి ఉండొచ్చని.. భవిష్యత్తులో వారికి న్యాయం చేసే బాధ్యత నాది అన్నారు. నాకు ఇక్కడ టికెట్ వచ్చినప్పుడు స్వపక్షంలో కొంతమంది వ్యతిరేకించారని, వైసిపి వారు ఏకంగా టపాసులు కాల్చి తమ విజయం ఖరారైందని ఆనందపడ్డారన్నారు. అయితే ఆరోజు నన్ని మీరే ముందుండి నడిపించారన్నారు. ప్రజలు ఇక్కడ నన్ను చూసి ఓట్లు వేయలేదని.. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, ఎన్డీఏ కూటమిని చూసి ఓట్లు వేశారన్నారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో చంద్రబాబు అరెస్టు, నారా లోకేష్ ని ఇబ్బంది పెట్టడం వంటి అనేక సంఘటనలు మనం చూసామన్నారు. చాలామంది కేసులు ఎదుర్కొని జైలకు కూడా వెళ్లారన్నారు. అలాంటి కష్ట సమయంలో పనిచేసిన ఏ ఒక్కరిని నేను మరువలేదన్నారు. కొందరి మాటలు విని నా విజయం కోసం పని చేయకపోయినా.. వారు మన పార్టీ వారేనని.. వారికి ఏ అవసరం ఉన్న తనని ఎప్పుడైనా సంప్రదించవచ్చన్నారు. పార్టీకి ఏ కష్టం వచ్చినా తన భుజస్కందాల మీద వేసుకొని జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ముందుకు నడిపిస్తున్నారన్నారు. దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేనివిధంగా కోటి సభ్యత్వాలు నమోదు చేయించారన్నారు. కేవలం 100 రూపాయలు కడితే ఐదు లక్షల ప్రమాద బీమా కూడా కల్పించాలన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో గతంలో కేవలం 23 వేలు మాత్రమే సభ్యత్వాలు ఉండేవని, కానీ ఇప్పుడు 78వేల వరకు సభ్యత్వాన్ని తీసుకెళ్లారన్నారు. తాను కొత్తగా ఎమ్మెల్యే అయ్యానని.. చిన్నచిన్న పొరపాట్లు జరిగి ఉండొచ్చని, కొంత అవగాహన లోపంతో కూడా కొందరు ఇబ్బంది పడి ఉండవచ్చున్నారు. కానీ వీటన్నింటిని ఎవరు మనసులో పెట్టుకోవద్దన్నారు. నాకు ఎవరైనా సరే చిన్న పెద్ద తేడా లేకుండా సూచనలు చేయవచ్చని.. దానిని స్వీకరిస్తానన్నారు. మీకు ఏ కష్టం వచ్చినా ఒక చిన్న ఫోన్ కాల్ చేస్తే చాలన్నారు. కొంత బిజీగా ఉన్న సమయంలో ఫోన్ ఎత్తకపోయినా.. ఆ తర్వాత మీ సమస్య తెలుసుకుంటానన్నారు. ఇవాళ మంత్రి నారా లోకేష్ కళ్యాణదుర్గం వచ్చిన సమయంలో పార్టీకి నాయకులు ముఖ్యం కాదని కార్యకర్తలే ముఖ్యమని స్పష్టంగా చెప్పారన్నారు. అందుకనుగుణంగానే కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా నేను ముందుంటానన్నారు. వారి కోసం ఎంత దూరమైన వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా పనిచేయాలని.. పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు.

## పుల్లేటి వంతెన నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్





**అనంతపురం పెద్దవడుగూరు, నవంబర్ 18,( రిపబ్లిక్ న్యూస్):** పెద్దవడుగూరు మండలంలోని వీరన్నపల్లి గ్రామం వద్ద పుల్లేటి వంతెన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పరిశీలించారు. మంగళవారం చిట్టూరు నుండి పామిడి వరకు కి.మీ 6/3 నుండి 6/51 కిలోమీటరు వరకు స్థానిక వంక మీదుగా చేపట్టిన బ్రిడ్జి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. పీఎంజిఎస్వై ఫేజ్-3 కింద రూ. 16.75 కోట్ల రూపాయలతో చేపట్టిన బ్రిడ్జి నిర్మాణ పని పురోగతిని మరియు ఖర్చు వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడగా వారు కూడా వంతెన నిర్మాణం పట్ల సంతృప్తిని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఎస్ఈ సుబ్బారాయుడు, తహసీల్దార్ ఉషారాణి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎంపిడిఓ, తదితరులు పాల్గొన్నారు.

**పత్తి పంటను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

పెద్దవడుగూరు మండలంలోని కొండూరు సమీపంలో జిల్లా కలెక్టర్ పత్తి పంటను పరిశీలించారు. ఇక్కడి రైతులు పిజిఆర్ఎస్ లో కొన్ని సమస్యలు తీసుకురాగా, వాటిని పరిశీలించేందుకు వచ్చిన సందర్భంగా ఆయన పలు పంటలను పరిశీలించి దిగుబడులు ధరలపై ఆరా తీశారు.

# కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలి

## నవంబర్ 20 'ఛలో విద్యుత్ సౌధా'కు సీఐటీయూ పిలుపు

**ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు నవంబర్18 (రిపబ్లిక్ న్యూస్)**
చందాపురం విద్యుత్ శాఖలో కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను సంస్థల్లో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని, డిస్కంల ప్రైవేటీకరణ ప్రయత్నా లను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 20న జరిగే 'ఛలో విద్యుత్ సౌధా' కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొనాలని సీఐటీయూ పిలుపునిచ్చింది. ఈ సందర్భం గా మంగళవారం చందాపురం సబ్ స్టేషన్ వద్ద నాయకులు కరపత్రాలను విడుదల చేశారు.



సీఐటీయూ %చీ=% జిల్లా అధ్యక్షుడు ఏ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యుత్ శాఖలో పనిచేస్తున్న రెగ్యులర్ ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు, %జీూవీ% గ్రేడ్%-%2, స్టోర్ హమాలీలు తదితర వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఈ ఉద్యమం చేపడుతున్నామని చెప్పారు. దేశవ్యాప్తంగా విద్యుత్ ఉద్యోగుల సమస్యలపై %జుజుఖీ×% పిలుపు మేరకు అన్ని రాష్ట్రాల్లో 'ఛలో రాజధాని' కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడలో నిర్వహించే 'ఛలో విద్యుత్ సౌధా' కార్యక్రమానికి %ఖజుజుఖ, ఖజుజఔఖ% ఇప్పటికే మద్దతు తెలిపినట్లు గుర్తుచేశారు.

ప్రధాన డిమాండ్లు :
కాంట్రాక్టు , ఔట్సోర్సింగ్ ఉద్యోగులను విలీనం చేసి రెగ్యులర్ చేయడంగ్రేడ్%-2 జీూవీ%లకు %ఙూరాజుదీ% సర్వీస్ రూల్స్ అమలుపెండింగ్‌లో ఉన్న 4 %ణూ%లు విడుదల
ఉద్యోగాల వయోపరిమితి పెంపు
పాత పెన్షన్ విధానం అమలు%ఙూజుూ% వర్కర్లకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం
కారుణ్య నియామకాల వారికి రెగ్యులర్ వేతనాలు
కాంట్రాక్టు కార్మికులకు ?10 లక్షల గ్రాట్యూటీ, ?1 కోటి ఇన్సూరెన్స్‌పాత %ూ=జ% ఎరియర్స్ విడుదల %జీజు, జీూ% కన్వర్షన్ వేతన వ్యత్యాసాలు తొలగింపు
"వన్ ఇండస్ట్రీ%-%వన్ సర్వీస్" రెగ్యులేషన్ అమలు
ప్రభుత్వం%-%యాజమాన్యం సమస్యల్ని పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, ముఖ్యంగా కార్మికుల విలీనంపై ఎలాంటి నిర్ణయం తీసుకోక పోవడం వల్ల ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొన్నట్లు ఆయన తెలిపారు. అదానీ ద్వారా స్మార్ట్ మీటర్లు అమలు చేయడం విద్యుత్ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించే ప్రయత్నంలో భాగమని ఆయన విమర్శించారు. విద్యుత్ సంస్థ మనుగడను కాపాడుకోవాలంటే ఉద్యోగులంతా ఐక్యంగా పోరాటానికి రంగంలోకి దిగాలని విజ్ఞప్తి చేశారు. నవంబర్ 20న జరిగే 'ఛలో విద్యుత్ సౌధా' లో అన్ని వర్గాల విద్యుత్ ఉద్యోగులు, కాంట్రాక్టు%-% ఔట్సోర్సింగ్ కార్మికులు, %ఙూజుూ% వర్కర్లు, %జీూవీ% గ్రేడ్%-%2 సిబ్బంది భారీగా పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కె.గోపాల్, బండి సత్యనారాయణ, రాజేష్,గాంధీ, భాష, కిషోర్ పాల్గొన్నారు.

## రామకుప్పం,నానియల తండాలో పంటపోల లపై

# జంట ఏనుగులు దాడి బిభత్సవం




**రామకుప్పం,నవంబర్ 18 (రిపబ్లిక్ న్యూస్):**
రామకుప్పం మండలం, ననియాల తండా లో రాత్రి సమయంలో జంట ఏనుగులు వచ్చి పంట పొలాలను ద్వంశం చేసాయి. కుప్పం, కుర్మానిపల్లి లో రెండు రోజుల క్రితం ఏనుగుల దాడికి కిట్టప్ప (55) అనే రైతు బలయ్యడు. రైతులు కస్టపడి పంట చేస్తే అడవి జంతువులు ఇలా రాత్రులలో రైతులకు కునుకు లేకుండా చేస్తు, భయందోళనకు గురిచేస్తున్నాయి. అడవికి దగ్గరగా వున్నా గ్రామాలలో ప్రజలు భయాందోళనకు గురి అవుతున్నారు. అడవి ఏనుగుల సమస్య లపై తక్షణ చర్యలు తిసుకోవాలనీ, గ్రామ పరిసరాల్లో అటవీ శాఖ అధికారుల పర్యవేక్షణను పెంచాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు



## చలవాది సృజన్-ప్రణీత రిసెప్షన్‌కు హాజరైన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నవంబర్ 18 (రిపబ్లిక్ న్యూస్)**
విజయవాడ గొల్లపూడిలోని "ఆర్" కన్వెన్షన్ హాల్‌లో సోమవారం జరిగిన చలవాది సృజన్‌ప్రణీత దంపతుల వివాహ రిసెప్షన్‌కు జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) హాజరయ్యారు. చలవాది మురళీకృష్ణ రాధిక దంపతుల కుమారుడు సృజన్, జగ్గయ్యపేటకు చెందిన ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ పెనుగొండ వెంకట రాజీవ్ బావమరిది. రిసెప్షన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజగోపాల్ దంపతులు, శ్రీరాం సాయిప్రసాద్ %-% ఝూన్సీ దంపతులు, శ్రీరాం చిన్నబాబు%-% శ్రీవల్లి దంపతులు నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వాదాలు అందజేశారు.కుటుంబ సభ్యులు, బంధువు లు, స్నేహితులు పెద్ద సంఖ్యలో హాజరై వధూవరులను ఆశీర్వదించారు.



## అడవిరావులపాడు మాజీ సర్పంచ్ తోట కొండను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 18 (రిపబ్లిక్ న్యూస్)**
ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం అడవిరావులపాడు గ్రామ మాజీ సర్పంచ్, వైఎస్సార్‌సీపీ నాయకుడు తోట కొండ ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం ప్రస్తుతం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న నందిగామ మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పార్టీ నాయకులతో కలిసి నందిగామ పట్టణంలోని తోట కొండ నివాసానికి వెళ్లి మంగళవారం ఆయనను పరామర్శించారు. అనారోగ్య పరిస్థితిపై ఆరా తీసిన జగన్మోహనరావు మెడికల్ రిపోర్టులను పరిశీలించి వైద్య పరమైన పలు సూచనలు చేశారు. త్వరగా కోలుకోవాలని ఆశిస్తూ కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పారు.

## వేమూరి ఆనంద్ సూర్య - అనురాధ దంపతుల వివాహ వార్షికోత్సవం ఘనంగా నిర్వహితం



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నవంబర్ 18 (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్రం వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన బ్రాహ్మణ హితైషి సంస్థ (ఆర్ బి యస్) కేంద్ర కార్యాలయంలో, బ్రహ్మశ్రీ వేమూరి ఆనంద్ సూర్య %-% అనురాధ వారి వివాహ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంలో వర్కింగ్ ప్రెసిడెంట్ గార్లపాటి విజయకుమార్ మరియు డి ఏ సి చైర్మన్ జి.వి. హనుమంతరావు ప్రత్యేక నేతృత్వంలో కార్యక్రమం నిర్వాహించబడింది.వివాహ దంపతులకు పట్టు వస్త్రాలు సమర్పించి, వారి ఆశీస్సులు స్వీకరించడం జరిగింది. కార్యక్రమంలో జి. మాణిక్యాంబ, జాతీయ మహిళ కార్యదర్శి విజయలక్ష్మి, రాష్ట్ర మహిళా కార్యదర్శి కల్పన, జనరల్ సెక్రెటరీ వారణాసి దుర్గా సారథి, డి ఏ సి కన్వీనర్ శ్రీమన్నారాయణ, కోర్ కమిటీ సభ్యుడు ప్రకాష్ నందిరాజు, సోషల్ మీడియా చీఫ్ కోఆర్డినేటర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.సంస్థ ప్రతినిధులు, కుటుంబ సభ్యులు మరియు ప్రముఖ అతిథులు ఈ వేడుకను హృదయపూర్వకంగా ఆహ్లాదకరంగా నిర్వహించారు.

## మదీనా సమీపంలో బస్సు ప్రమాదం విషాదంపై

# జగ్గయ్యపేటఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తీవ్ర దిగ్భ్రాంతి

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నవంబర్18 (రిపబ్లిక్ న్యూస్)**
సౌదీ అరేబియాలోని మదీనా సమీపంలో ఆదివారం రాత్రి చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదం తెలుగు రాష్ట్రాల్లో విషాద ఛాయలు ముసురించింది. హైదరాబాద్ నుండి ఉమ్రా/హజ్ యాత్రకు వెళ్లిన యాత్రికులు మక్కాలో పవిత్ర దర్శనాలు ముగించుకుని మదీనాకు బయలుదేరిన సమయంలో, నగరానికి 25 కిలోమీటర్ల దూరంలో ఎదురుగా వచ్చిన ఆయిల్ ట్యాంకర్‌ను వారి బస్సు ఢీకొట్టింది. ఢీకొన్న వెంటనే బస్సులో మంటలు చెలరేగి క్షణాల్లోనే అగ్నికీలల్లో మునిగిపోయింది. ఈ ప్రమాదంలో మొత్తం 45 మంది యాత్రికులు సజీవదహనమ య్యారు. చిన్నారులు, మహిళలు, వృద్ధులు కలిసి ప్రయాణిస్తున్న సమయంలో జరిగిన ఈ ఘటన హృదయ విదారకంగా మారింది. ముఖ్యంగా, ఒకే కుటుంబానికి చెందిన మూడు తరాలకు చెందిన 18 మంది ప్రాణాలు కోల్పోవడం కుటుంబ సభ్యులను, తెలుగు రాష్ట్రాల ప్రజలను కన్నీర్లో ముంచింది.



**"మనసు కలచివేసే విషాదం" ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్**
ఈ దుర్ఘటనపై జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "పవిత్ర యాత్ర పూర్తి చేసుకుని తిరుగు ప్రయాణంలో ఉన్న అమాయక భక్తులు ఇలా అగ్నికి ఆహుతి కావడం ఆవేదన కలిగిస్తోంది. ఒకే కుటుంబం నుండి మూడు తరాలు ఇలా ఒక్కసారిగా కోల్పోవడం మాటల్లో వర్ణించ లేనిది. మృతుల కుటుంబాలు అనుభవిస్తున్న వేదన తప్పని తీరం కాదు," అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే, "ఈ క్లిష్ట సమయంలో మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబాలకు ధైర్యం ప్రసాదించాలని అల్లాను ప్రార్థిస్తున్నాను," అని తెలిపారు.

**స్థానిక నేతలు సానుభూతి**
ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధికార ప్రతినిధి షేక్ సయీద్ అన్వర్, 1వ వార్డు కౌన్సిలర్ సామినేని మనోహర్, షాది ఖానా చైర్మన్ సయ్యద్ షబ్బు, ఈద్గా కమిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ ఘఫూర్, వైస్ చైర్మన్ సయ్యద్ అహ్మద్, కమిటీ మెంబర్ షేక్ రహీం, దర్గా కమిటీ చైర్మన్ షేక్ రఫీ, మాజీ చైర్మన్ మహమ్మద్ జమీరుద్దీన్, షేక్ మొహమ్మద్ అస్లాం, ఈటీడీపీ అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా, ఈద్గా కమిటీ సెక్రటరీ షేక్ అల్లాబక్షు, షేక్ ఖాసిం, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మల్లెల కొండయ్య, వంగూరి కోటేశ్వర రావు, ఎనికే గోపి, సోమాల వెంకట్, గాలం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక అభివృద్ధిలో ఎన్‌టీఆర్ జిల్లాను రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుదాం: కలెక్టర్ లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నవంబర్ 18 (రిపబ్లిక్ న్యూస్)**
ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ స్ఫూర్తితో జిల్లా పారిశ్రామికాభివృద్ధిని వేగవంతం చేయాలని, పెట్టుబడిదారులకు అన్ని కోణాల్లోనూ అండగా నిలుస్తామని చెప్పారు. మంగళవారం కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సభామందిరం లో నిర్వహించిన జిల్లా పరిశ్రమలు %-%ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవలి విశాఖ పెట్టుబడుల సదస్సులో జిల్లాకు రూ.69 వేల కోట్ల విలువ గల 100 ఎంవోయూలు కుదిరాయని, వీటి అమలుకు అవసరమైన అనుమతులు, సాయం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రాష్ట్రంలో, జిల్లాలో పరిశ్రమల ఏర్పాటు కోసం అనుకూల వాతావరణం నెలకొన్నదని చెప్పారు.





సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి నవంబర్ 17 వరకు వచ్చిన 6,037 దరఖాస్తుల్లో 5,949 పరిష్కరిం చబడ్డాయని, మిగిలిన వాటిని గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వివిధ పారిశ్రామిక అభివృద్ధి విధానాల కింద 18 క్లెయిమ్‌లకు రూ. 1.54 కోట్ల ప్రోత్సాహకాన్ని కమిటీ ఆమోదించింది. విజయవాడ సెంట్రల్, మైలవరం ప్రాంతాలలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సులు, జగగయ్యపేటలో ఎంఎంస్‌ఎంఈ పార్క్‌కు శంకు స్థాపన జరిగినట్లు చెప్పారు. "ఒక కుటుంబం %-% ఒక పారిశ్రామికవేత్త" కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేస్తున్నట్టు వివరించారు. 2025%-%26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పీఎంజీపీ, పీఎం విశ్వకర్మ పథకాల అమలు పురోగతిని పరిశీలించి, దరఖాస్తుల పరిష్కారం, యూనిట్ల ప్రారంభం లో వేగం పెంచాలని సూచించారు. ర్యాంప్ ప్రోగ్రామ్ కింద వర్క్‌షాప్‌లను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలన్నారు.
సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి ఎం.మధు, డీపీవో పి.లావణ్య కుమారి, సాంఘిక సంక్షేమ అధికారి రమాదేవి, ఎల్‌డీఎం కె.ప్రియాంక, పీసీబీ ఈఈ పి.శ్రీనివాసరావు, ఏపీఐఐసీ అధికారులు, పారిశ్రామిక సంఘాల ప్రతినిధులు కనకదుర్గ, మురళీ కృష్ణ, వక్కలగడ్డ భాస్కరరావు, బుచ్చిబాబు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడే సీనియర్ నేతలు

# అరాచక శక్తులకు అవకాశం ఇవ్వకూడదు: దేవినేని ఉమా

**ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడి నవంబర్ 18 (రిపబ్లిక్ న్యూస్)**రాయలసీమ%-%డెల్టా రైతుల మధ్య విభేదాలువైసీపీ రైతుల మధ్యవిభేదాలను సృష్టించి రాజకీయ ప్రయోజనం పొందాలని చూస్తున్నట్లు దేవినేని ఉమా ఆరోపించారు.
చంద్రబాబు నాయుడు ఎప్పటి నుంచో రెండు ప్రాంతాల రైతులు ఒకటే అని నిరూపిస్తున్నారని పేర్కొన్నారు. ఆల్మట్టి ఎత్తు వివాదం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఆల్మట్టి ఎత్తు 519 మీటర్లు మాత్రమే.
524 మీటర్ల కేసు ఇంకా బచావత్ ట్రిబ్యునల్ వద్ద వాదనలు జరుగుతున్నాయి. ఈ వాస్తవాలు తెలియక సీనియర్ అధికారులు, నాయకులు మాట్లాడటం అరాచక శక్తులకు అవకాశ మిచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.



జలవనరుల రంగంలో టి డి పి సాధనాలు పట్టిసీమ లిఫ్ట్ ద్వారా గోదావరి జలాలను ప్రకాశం బ్యారేజీకి తీసుకువచ్చి 13 లక్షల ఎకరాల కృష్ణా డెల్టాను కాపాడింది. శ్రీశైలం డ్యాం నుంచి రాయల సీమకు నీరు అందించి రైతుల పంటలను రక్షించారు. పులివెందుల, కుప్పం ప్రాంతాల కు కూడా నీరు అందించడంలో ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

**వైసీపీ పాలనపై విమర్శలు**
ఐదేళ్లలో జగన్ రెడ్డి ప్రభుత్వం లో ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి కాలేదు.
టి డి పి ప్రభుత్వంలో 68,000 కోట్ల రూపాయల ఖర్చుతో అనేక ప్రాజెక్టులు పూర్తయ్యాయి. రాష్ట్ర హక్కుల పరిరక్షణ 2006లో రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర హక్కులను తుంగలో వదిలేసిందని, టి డి పి ప్రభుత్వం సుప్రీంకోర్టులో ఎస్ ఎల్ పి ద్వారా ప్రతిఘటించింది.సమాజిక మీడియా మరియు మీడియా మీద హెచ్చరికవైసీపీ సోషల్ మీడియా, సాక్షి మీడియా పాత, వక్రీకృత సమాచారాన్ని ప్రచారం చేస్తోందని, ప్రజలు దాన్ని నమ్మ కూడదని ఉమా హెచ్చరించారు.

# డిజిటల్ అరెస్ట్ అంటేనే మోసం!

## సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండండి

**కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**పోలీసులు ఎప్పుడూ ఫోన్‌లో డబ్బులు అడగరు డిజిటల్ అరెస్టు పేరుతో భయపెట్టి డబ్బులు దోచే గ్యాంగులపై జాగ్రత్తగా ఉండాలని విజ్ఞప్తి**



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 18)**
డిజిటల్ అరెస్టు పేరుతో పెరుగుతున్న సైబర్ మోసాలపై ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ సూచించారు. చట్టంలో డిజిటల్ అరెస్ట్ అనే పదమే లేదు. పోలీసుల పేరుతో ఫోన్ కాల్స్ చేసి డబ్బులు అడిగితే అది 100% మోసమే" అని ఎస్పీ స్పష్టం చేశారు. ఇటీవలి కాలంలో 'డిజిటల్ అరెస్ట్' పేరుతో సైబర్ నేరగాళ్లు ప్రజలను బెదిరించి, పోలీసు/సీబీఐ అధికారులుగా నటిస్తూ వీడియో కాల్స్ చేస్తున్నారు. "మీ మీద కేసు నమోదైంది, డ్రగ్స్ కేసులో మీ పేరు ఉంది, మీ బ్యాంక్ ఖాతా మిస్‌యూజ్ అయింది, మీ పేరుతో డ్రగ్స్ ఉన్న ప్యార్సిల్ వచ్చింది" వంటి నెపాలు చెబుతూ ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆయన తెలిపారు.

**పోలీసులు ఎప్పుడూ చేయని పనులు:**
వీడియో లేదా ఆడియో కాల్ ద్వారా అరెస్టు సమాచారం ఇవ్వరు
ఏ సందర్భంలోనూ బ్యాంక్ వివరాలు, ఆధార్, ఓటిపి అడగరు
గూగుల్ పే/ఫోన్ పే ద్వారా జరిమానాలు వేయరు
ఫోన్‌లో డబ్బులు జమ చేయమని ఎప్పుడూ కోరరు

**మోసగాళ్ల పనితీరు ఉదాహరణలు**
ఆదోని ప్రాంతానికి చెందిన వ్యక్తికి ఒకరు సిబిఐ అధికారిగా నటిస్తూ వీడియో కాల్ చేశారు.
'మీ పేరు మీద డ్రగ్స్ కేసు ఉంది, వెంటనే కేసు పరిష్కారం కోసం ?1,25,000 పంపండి' అని బెదిరించారు.
భయంతో అతను డబ్బులు పంపి మోసపోయాడు.
కర్నూలు పట్టణ గృహిణికి కాల్ చేసి, 'మీ బ్యాంక్ అకౌంట్ మిస్‌యూజ్ అయింది' అని చెప్పి ఓ లింక్ పంపారు.
ఆ లింక్‌లో ఆధార్, బ్యాంక్ డీటెయిల్స్, ఓటిపి అడగడంతో భయంతో ఆమె వివరాలు ఇచ్చింది.
కొద్ది నిమిషాల్లోనే 78,000 ఖాతా నుంచి ఖాళీ చేశారు.

**ప్రజలకు ఎస్పీ సూచనలు**
"వీడియో కాల్‌లో అరెస్ట్ చేస్తాం అంటే వెంటనే ఫోన్ కట్ చేయండితెలియని వ్యక్తులకు ఓటిపి బ్యాంక్ వివరాలు, డబ్బులు ఇవ్వొద్దు. అనుమానం వచ్చిన క్షణంలోనే కర్నూలు సైబర్ పోలీసులను సంప్రదించండి. 1930 కు కాల్ చేసి లేదా https://cybercrime.gov.in/ లో వెంటనే ఫిర్యాదు చేయండి. ఫిర్యాదు చేసిన మొదటి గంట గోల్డెన్ అవర్ ఈ సమయంలోనే సొమ్మును రికవరీ చేయడం అత్యంత సాధ్యం. మోసపూరిత కాల్స్ వస్తే ఫోన్ నంబర్‌ను బ్లాక్ చేసి, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వండి. డిజిటల్ అరెస్ట్ అనే పదమే లేదు. ఫోన్‌లో బెదిరించి డబ్బులు అడిగితే అది ఖచ్చితంగా సైబర్ మోసమే. ప్రజలు అప్రమత్తమే ఆయుధం అని ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ జిల్లావాసులకు విజ్ఞప్తి చేశారు.


# వేసవిలో త్రాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

**సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ మరమ్మతులు వేగవంతం చేయాలని కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ఆదేశాలు**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 18)**
వేసవి కాలంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందుగానే సమగ్ర ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని సంబంధిత శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ఆదేశించారు.
ఆదోని మండలం 104 బసాపురం గ్రామంలోని సమ్మర్ స్టోరేజ్ (ఎస్.ఎస్.) ట్యాంక్‌లో జరుగుతున్న మరమ్మతు పనులను మంగళవారం కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎస్.ఎస్. ట్యాంక్‌కు సంబంధించిన అన్ని మరమ్మతులు నవంబర్ నెలాఖరుకల్లా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే డిసెంబర్ చివరి నాటికి ట్యాంక్ పూర్తి సామర్థ్యంతో నీటిని నిల్వ చేసుకునే విధంగా పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం బసాపురం ఎస్.ఎస్. ట్యాంక్‌కు 3,110 మిలియన్ లీటర్ల నీటిని నిల్వ చేసే సామర్థ్యం ఉన్నప్పటికీ, ప్రస్తుతం కేవలం 20 శాతం మాత్రమే నీరు ఉన్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. రాబోయే వేసవిలో గ్రామ ప్రజలకు త్రాగునీటి కొరత ఏర్పడకుండా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సబ్ కలెక్టర్ అజయ్ కుమార్, తహసీల్దార్ రమేష్, మున్సిపల్ కమిషనర్ నాసిర్ ఉసేన్, మున్సిపల్ డిప్యూటీ ఇంజినీర్లు వెంకట చలపతి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న సామినేని ఉదయభాను



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నవంబర్ 18 (రిపబ్లిక్ న్యూస్)**
కార్తీకమాసం సందర్భంగా జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైలంలో శ్రీ మల్లికార్జున స్వామి వారిని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను మరియు వారి తనయురాలు పద్మ ప్రియాంక దర్శించుకున్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం




**మల్లాపూర్ నవంబర్ 18 ( రిపబ్లిక్ న్యూస్ )**
వేంపల్లి లో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ అంతడుపుల పుష్పలత– నరసయ్య. పాల్గొన్న సీసీ లక్ష్మణ్, మాజీ సర్పంచ్ జలపతి రెడ్డి, పోతు శేఖర్, గుగ్లావత్ విజయ, మాచర్ల శ్రీనివాస్, వి ఓ ఏ సుమలత, పడాల మానస, తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్.



**ఓబులవారిపల్లి మండలం నవంబర్ 18 రిపబ్లిక్ న్యూస్.**
ఓబులవారిపల్లి మండలం మంగంపేట %==%2 గ్రామానికి చెందిన పుల్లగంటి అరుణకు, 25,000 రూపాయలు, కొత్త మంగంపేట గ్రామానికి చెందిన పేరూరు సుబ్బమ్మకు లక్ష 48 వేల 799 రూపాయలు, గోవిందంపల్లె పంచాయతీ గొల్లపల్లి కు చెందిన దక్షిరాజు సుజాతకు 32 వేల రూపాయలు అదే పంచాయతీకి చెందిన శంకరాపురం గ్రామ నివాసి జ్యోతి సుబ్బమ్మకు 39వేల 232 రూపాయలు మంగళంపల్లి హరిజనవాడకు చెందిన కోనేటి రితిక మరణానంతరం కోనేటి జయంతికి 61,84 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను రాష్ట్ర ప్రభుత్వ విప్పు రైల్వే కోడూరు జనసేన పార్టీ ఎమ్మెల్యే ఆర్వ శ్రీధర్, ఉమ్మడి జిల్లాల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్క రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి బాధితులకు మంగళవారం వారి స్వగృహం నందు అందజేశారు అనంతరం ప్రభుత్వ విప్ ఆరవ శ్రీధర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు ఎప్పుడూ అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు సీఎం రిలీఫ్ ఫండ్ అనేది ప్రజల నమ్మకానికి చిహ్నం అని ప్రతి అర్హుడికి ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తామని అన్నారు ముక్క వరలక్ష్మి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ అనేది సాధారణ పేద కుటుంబాలకు కొత్త ఆశను ధైర్యాన్ని ఇస్తుందన్నారు ఇది ప్రభుత్వానికి ప్రజల పట్ల ఉన్న నమ్మకానికి నిదర్శనం అన్నారు ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు స్థానిక ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు





# ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

## :సర్పంచ్ జయపాల్ రెడ్డి.

**ఓబులవారిపల్లి నవంబర్ 18 రిపబ్లిక్ న్యూస్.**
మండల కేంద్రం ఓబులవారిపల్లి మర్రి చెట్టు కూడలి నుండి వై కోట పంచాయతీ వైపు వెళ్లే రోడ్డు ప్రక్కన డ్రైనేజ్ కాలవలో అధికంగా బురద మట్టి మురికి నీరు చేరి దోమలు అధికమై దుర్వాసన కంపుకొట్టడంతో స్థానికులకు పాదాచారులకు ప్రయాణికులకు గ్రామ ప్రజలకు పక్కనే ఇండ్లలో నివాసముండే గృహస్తులు నానా ఇబ్బందులు పడుతున్నామని దోమల వల్ల ప్రమాదకర వైరస్ రోగాలు వచ్చే అవకాశం ఉందని అంతే కాకుండా ద్విచక్ర వాహనదారులు ఫోర్ వీలర్ వాహనదారులు ఈ విషయమై మంగళవారం స్థానిక సర్పంచ్ నూక జైపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన సత్వరం వారి అభ్యర్థనకు స్పందించి సత్వరం చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చిన అనంతరం పంచాయతీ సిబ్బందితో జెసిబి యంత్రాన్ని తీసుకొని సంఘటన స్థలానికి చేరుకొని జెసిబి సహాయంతో బురద మట్టి అంతా తొలగించి ట్రాక్టర్ ద్వారా గ్రామానికి దూరంగా తోలించారు గతంలో ఆ కాలువ గుండా నీళ్లు డ్రైనేజీ ద్వారా ప్రవహించమని ప్రస్తుతం ఆ కాలువ పూడ్చివేయబడినదని దారి మళ్ళించడం జరిగినదని ప్రజలు ఆయనకు విన్నవించుకున్నారు ఈ సందర్భంగా ఆయన పై అధికారులతో చర్చించి డ్రైనేజీ కాలువను పూర్వస్థితికి తీసుకొచ్చాలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు

# రైతు సేవ కేంద్రాలలో ఈ పంట నమోదు



**గుత్తి నవంబర్ 18 (రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం జిల్లా గుత్తి మండలం లోని రైతు సహోదరులు తమ తమ పంట నమోదు యొక్క వివరాలు మీ యొక్క పరిధి లో ఉన్న రైతు సేవ కేంద్రాలలో ప్రచురించిన జాబితా లను ఒకసారి పరిశీలించు కోవలసిందిగా గుత్తి వ్యవసాయ అధికారి ముస్తక్ అహమ్మద్ తెలిపారు. ఈ పంట నమోదు కార్యక్రమం లో భాగంగా రైతులు తమ పంట నమోదు ప్రక్రియ లో ఏవైనా మార్పులు ఉంటే తక్షణమే ఆర్ఎస్ కె సిబ్బంది తో కలిసి సరిచేసుకోవాలెనని తెలిపారు. వ్యవసాయ శాఖ ఇచ్చిన ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకొని మీ యొక్క పంట వివరాలు సరిచేసుకోవాలెనని తెలిపారు..అదేవిదంగా జీపసుమ్ మరియు జింక్ కూడా రైతులకొరకు అందుబాటులో ఉన్నదని ఆర్ ఎస్ కె సిబ్బంది తో కలిసి రైతులకు కావలసిన జిపసమ్ మరియు జింక్ తీసుకోవలెనని వ్యవసాయ అధికారి తెలిపారు.ం

# బాల్య వివాహాల నిషేధం మనందరి బాధ్యత

## ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ




**అనంతపురం (శింగనమల ), నవంబర్ 18, (రిపబ్లిక్ న్యూస్):**
శింగనమల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి అధికారులకు, సచివాలయ సిబ్బందికి, గ్రామ సర్పంచులకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ దత్తత అవగాహన మహోత్సవాలు, బాల్య వివాహాల నివారణ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ హాజరైనారు. లైంగిక వేధింపులు,గుడ్ టచ్, బాడ్ టచ్ సంబంధించి, వివిధ శాఖలకు సంబంధించిన హెల్ప్ లైన్ నెంబర్లు కలిగి ఉన్న పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ బాల్య వివాహాల నిషేధం మనందరి బాధ్యతని పేర్కొన్నారు. ప్రభుత్వం పేర్కొన్న వివాహ వయస్సు రాకనే పెళ్లి చేస్తే, అది చట్ట విరుద్ధమని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. బాలల రక్షణ, బాలల హక్కులు మరియు భవిష్యత్తు తరాల భద్రత సమాజ అభివృద్ధికి దోద పడతాయని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో వార్డులో చైల్డ్ మ్యారేజ్ మానిటరింగ్ కమిటీల ఏర్పాటు, పెళ్లి సమాచారాన్ని అప్పుడప్పుడు పరిశీలించే పద్ధతులు పాఠశాలలు, అంగన్వాడీలు, ఆరోగ్య సిబ్బంది రిపోర్ట్ చేయాలన్నారు. అలాగే పెళ్లి వయస్సు రోజులు పరిశీలించే వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. ఇవన్నీ కలిపి బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించడం లక్ష్యం కావాలని తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతుంటే వెంటనే 1098, పోలీస్ లేదా స్థానిక అధికారులకు సమాచారం తెలపాలన్నారు. ప్రతి బాల బాలికలకు ఆరోగ్యం పోషణ టీకాలు, శిశు సంరక్షణ, చదువు, ఆటలు, సృజనాత్మకత, మంచి వాతావరణం జీవన హక్కు, అభివృద్ధి హక్కు ప్రధాన హక్కులు కలిగి ఉన్నారన్నారు. అలాగే బాల్య వివాహము, బాల శ్రమ, ట్రాఫికింగ్, వేధింపుల నుంచి హింస నుంచి రక్షణ హక్కులు ఉన్నాయి. పిల్లలు చదువు, భవిష్యత్తు, అభిప్రాయము, తదితర హక్కులు గురించి పుస్తకాలలో మాత్రమే ఉండకుండా, పిల్లల జీవితాల్లో అమల్లో ఉండేలాగా మనమందరము కలిసికట్టుగా బాధ్యతలు తీసుకోవాలన్నారు. పిల్లల భవిష్యత్తు బంగారుమయం కావాలంటే తల్లిదండ్రులు జాగ్రత్తగా, ఉపాధ్యాయులు నిబద్ధతగా, సమాజం అప్రమత్తంగా ఉండాలన్నారు. మన పిల్లలే మన గ్రామం,రాష్ట్రం,దేశం యొక్క రేపటి నాయకులుగా తీర్చిదిద్దడం అందరి బాధ్యతన్నారు. నియోజవర్గంలో బాల్యవివాహాలు, పిల్లలపై దాడులు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, టీడీపీ నాయకులు కాయల రమణ యాదవ్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాణ్యత - నైపుణ్యత లేకపోతే చర్యలు తప్పవు

**ఆహార నాణ్యత, బోధన ప్రమాణాలు, విద్యార్థుల సామర్థ్యాలపై కలెక్టర్ డా. ఎ. సిరి సమగ్ర సమీక్ష ఎఫ్ఎల్ఎన్ శిక్షణపై దృష్టి**







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 18)**
ఆస్పరి కేజీబీవీ పాఠశాలలో నాణ్యమైన ఆహారం, నైపుణ్యవంతమైన బోధన లేదని తేలితే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా. ఎ. సిరి హెచ్చరించారు.
కేజీబీవీ పాఠశాలను అకస్మాత్తుగా సందర్శించిన ఆమె పాఠశాల సౌకర్యాలు, తరగతి గదులు, వంటశాల, డార్మెటరీలను సమగ్రంగా తనిఖీ చేశారు.
మెనూ ప్రకారం ఆహారం వండుతున్నారా? నాణ్యత ఎలా ఉంది? అనే విషయాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. 10వ తరగతి గదిని సందర్శించిన కలెక్టర్ గణితంపై ప్రశ్నలు అడిగి విద్యార్థుల స్థాయిని అంచనా వేశారు. 40 శాతం మంది మాత్రమే సమాధానాలు చెప్పడంతో, అందరికీ ఎఫ్ఎల్ఎన్ శిక్షణ ఇవ్వాలని, ప్రతి సబ్జెక్టుపై ప్రాథమిక అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని సూచించారు.
విద్యార్థుల్లో జనవరి నాటికి గణనీయమైన మార్పు కనిపించాలి అని స్పష్టం చేస్తూ, అకాడమిక్ క్యాలెండర్ అమలు, బోధన పద్ధతులు, 100 రోజుల ప్రణాళికపై సిబ్బందితో చర్చించారు. పాఠశాల శుభ్రత, భద్రతా ప్రమాణాలు, అవసరమైన సౌకర్యాలపై విద్యార్థులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.
డార్మెటరీ నాణ్యతపై సంబంధిత డిఈకి ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్, అన్ని తరగతి గదులు మరియు భవనాలు పటిష్టంగా ఉండాలని సూచించారు.
ఈ సందర్శనలో జిల్లా విద్యాశాఖాధికారి ఎస్. శామ్యూల్ పాల్, మండల విద్యాధికారి రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు. పలు విద్యా విధానాలు, బోధన నైపుణ్యాలు, పదవ తరగతి విద్యార్థుల పట్ల జాగ్రత్తలు వంటి అంశాలపై కలెక్టర్ విస్తృతంగా సూచనలు చేశారు.

# కారుమూరు అరెస్ట్ అప్రజాస్వామికం

## వైఫల్యాలను ఎత్తి చూపితే అక్రమ కేసులా

## నగర మేయర్ మహమ్మద్ వసీం విమర్శ




**అనంతపురం(కార్పొరేషన్), నవంబర్ 18,(రిపబ్లిక్ న్యూస్):** వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కారుమూరు వెంకటరెడ్డి అరెస్ట్ అప్రజాస్వామికమని నగర మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు. తన క్యాంప్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తోందని ఆరోపించారు.ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు కారుమూరు వెంకటరెడ్డి ఎత్తి చూపుతూ ప్రజలలోకి ప్రభుత్వ అక్రమాలు ,అవినీతిని తీసుకువెళ్తుండటంతో ఓర్వలేక కూటమి నేతలు అక్రమ కేసులు నమోదు చేశారని ఆయన విమర్శించారు. ప్రశ్నించే గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ప్రజలంతా గమనిస్తున్నారన్నారు.కారుమూరు వెంకటరెడ్డికి పార్టీ అండగా ఉంటుందని, ఇప్పటికే వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి న్యాయ పరంగా అండగా నిలిచారన్నారు. ఈ అరెస్టు రాజకీయ ప్రతీకార చర్యగా ఆయన పేర్కొన్నారు.

# ప్రజా దర్బార్లో పలు వినతులు స్వీకరణ

**-దాదాపు 200 అర్జీలు వినతులు -ఎమ్మెల్యే డాక్టర్ జయ నాగేశ్వరరెడ్డి**






**ఎమ్మిగనూరు, నవంబర్, 18,(రిపబ్లిక్ న్యూస్)** నియోజకవర్గం కేంద్రంలో నిర్వహించిన ప్రజాదర్బార్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి 200కు పైగా అర్జీలు స్వీకరించారు. ముఖ్యంగా కొత్త పెన్షన్లు, ఇండ్ల స్థలాలు, ఇళ్లు, భూ సమస్యలు, నీటి కొళాయి కనెక్షన్లు, వీధి లైట్స్, సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ గ్రావెల్ తదితర సమస్యపై ప్రజలు వినతిపత్రాలు అందజేశారు.ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి సుమారు 4 గంటల పాటు ఓపికగా నిల్చొని ప్రజల నుంచి వినతిపత్రాలు తీసుకున్నారు. అర్జీలను సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కలుగొట్ల గ్రామ సమస్యలు తీర్చండి

## నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు వినతి



**ఎమ్మిగనూరు, నవంబర్, 18,(రిపబ్లిక్ న్యూస్)**

కలుగొట్ల గ్రామంలో సచివాలయ భవనమునకు మరియు బోరు మరమ్మత్తుకు మరియు పాఠశాలకు వెళ్లే దారిలో పరిశుభ్రతకు మోక్షం ఎప్పుడో..? మండలం కలుగొట్ల గ్రామంలో ఉన్నటువంటి సమస్యల గూర్చి ఈ రోజున నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి యేసు రాజు ఆధ్వర్యంలో డివిజన్ అధ్యక్షులు సుమాల చార్లెస్ ఎంపీడీవో తో మాట్లాడుతూ నిరుపయోగంగా మారిన నీటి బోరు సుమారు కొన్ని సంవత్సరాలుగా ఎస్సీ కాలనీ ప్రజలకు మరియు పాఠశాల విద్యార్థులకు ఉపయోగపడుతున్నటువంటి ఈ నీటి బోరును సంవత్సరం క్రితం నుండి పనిచేయడం లేదు. ఇప్పటికీ కూడా మరమ్మతుకు నోచుకోలేదు దీనిని మరమ్మత్తు చేయించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు అని ఆయన ఆరోపించారు.అలాగే చాలా ఏళ్లుగా కలుగొట్లలో సచివాలయం భవన నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయని వాటిని సంపూర్తిగా నిర్మాణం చేపట్టి సేవలు కొనసాగించాలని అదే కలుగొట్ల గ్రామంలో పాఠశాలకు వెళ్లే రోడ్డుకు ఇరువైపులా ముళ్ళకంపలు ఉండటంవల్ల నిత్యం విద్యార్థులు పాఠశాలకు వెళ్లడానికి చాలా అవస్థలు పడుతున్నారు.

కాబట్టి అధికారులు దీనిపైన స్పందించి ముళ్లకంపలను తొలగించాలని అలాగే రోడ్డుకు ఇరువైపులా పరిసరాలను శుభ్రంగా ఉంచాలని డిమాండ్ చేశారు. పాఠశాలకు వెళ్లే దారి ముళ్ళకంపలతో అపరిశుభ్రంగా ఉండటం అధికారులు చూసి చూడనట్లు గా వ్యవహరిస్తుండటం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. కాబట్టి తక్షణమే అధికారులు స్పందించి ఈ సమస్యలను పరిష్కరించాలని ఎంపీడీవో కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి యేసురాజు, నాయకులు నాగులాపురం రాజు, విజయ్ మరియు సుమాల రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి జిల్లా ఇన్చార్జిని కలిసిన ఎమ్మిగనూరు ఇంచార్జ్



**ఎమ్మిగనూరు, నవంబర్, 18,(రిపబ్లిక్ న్యూస్):**

కర్నూల్లో జిల్లా ఇంచార్జ్"ఎస్వీ మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మిగనూరు నియోజకవర్గ సమన్వయకర్త"రాజీవ్ రెడ్డి"రాష్ట్ర కార్యదర్శి,నియోజకవర్గ సీనియర్ నాయకులు"జగన్ మోహన్ రెడ్డి" నియోజకవర్గ యువ నాయకులు"పవన్ కళ్యాణ్ రెడ్డి" ఈ కార్యక్రమంలో వెంకట రెడ్డి,జాన హరికృష్ణ, వైసిపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# జవహర్ నవోదయ 6వ తరగతి ప్రవేశ పరీక్ష అడ్మిట్ కార్డ్స్/హాల్ టికెట్లు విడుదల

## ప్రిన్సిపల్ ఈ పద్మావతి



**ఎమ్మిగనూరు, నవంబర్, 18,(రిపబ్లిక్ న్యూస్) :** మండల పరిధిలో బనవాసి జవహర్ నవోదయ విద్యాలయ సమితి 2026-27 వ విద్యా సంవత్సరం కోసం జవహర్ నవోదయ విద్యాలయ బనవాసిలో 6వ తరగతిలో ప్రవేశానికి, జవహర్ నవోదయ విద్యాలయ ఎంపిక పరీక్ష 13.12.2025 (శనివారం) నిర్వహించబడును. కావున రిజిస్ట్రేషన్ నెంబర్, పాస్ వర్డ్ గా పుట్టిన తేదీ ని ఉపయోగించుకొని అభ్యర్థులందరూ అడ్మిట్ కార్డులను/హాల్ టికెట్లను ఈ క్రింద తెలియబరిచిన వెబ్-సైట్ నుండి రేపటినుండి డౌన్లోడ్ చేసుకోవలసిందిగా జవహర్ నవోదయ విద్యాలయ బనవాసి ప్రిన్సిపాల్ ఈ .పద్మావతి ఒక ప్రకటనలో తెలియజేసారు.గమనిక:- అభ్యర్థులు ఏమైనా సందేహాల నివృతి కొరకు ఈ క్రింది నెంబర్ ను సంప్రదించగలరు. 085212-29454 నవోదయ ప్రిన్సిపాల్ ఇ. పద్మావతి తెలిపారు

# రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాం

## కేంద్ర డిప్యూటీ కమిషనర్ డా. బీ.జే. బ్రహ్మ

## కోడుమూరు-గోనెగండ్ల మండలాల్లో ఉల్లి పంట పర్యవేక్షణ చేసిన కేంద్ర బృందం



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 18)** రైతులు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లే విధంగా చర్యలు తీసుకుంటామని కేంద్ర ఉద్యాన మంత్రిత్వ శాఖ డిప్యూటీ కమిషనర్ డా. బీ.జే. బ్రహ్మ తెలిపారు.

మంగళవారం కోడుమూరు మండలం ప్యాలకుర్తి గ్రామం, గోనెగండ్ల మండలంలోని గాజులదిన్నె, గోనెగండ్ల గ్రామాల్లో ఉల్లి పంట సాగు, ఉత్పత్తి, విస్తీర్ణం వంటి అంశాలను కేంద్ర బృందం పరిశీలించింది.

ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన డా. బ్రహ్మ ఉల్లి పంటను ఎప్పటి నుండి సాగు చేస్తున్నారు? ఏ సీజన్లో పండిస్తున్నారు? ఎలాంటి రకాల ఉల్లి విత్తనాలు వినియోగిస్తున్నారు? ఎకరానికి ఎంత ఆదాయం వస్తోంది? ప్రస్తుత మార్కెట్ ధర ఏ విధంగా ఉంది? వంటి వివరాలను ఆరా తీశారు.

అలాగే, పంట సాగులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వం నుండి అవసరమైన సహాయం వంటి అంశాలపై కూడా విచారణ జరిపారు. పంట వేసే సమయానికి నాణ్యమైన విత్తనాలు అందించాలి, పండిన పంటకు కనీస మద్దతు ధరతో కొనుగోలు చేయాలి వంటి కీలక సమస్యలను రైతులు కేంద్ర బృందం దృష్టికి తీసుకొచ్చారు.

ఈ సమస్యలను గమనించిన తాము వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కార చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని ఆయన రైతులకు హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో కేంద్ర బృంద సభ్యులు మనోజ్, రాజీవ్ కుమార్, హేమంగా భార్గవ్, శరవణన్, రాష్ట్ర ఉద్యాన శాఖ ఉప సంచాలకులు జమదగ్ని, జిల్లా వ్యవసాయ



అధికారి వరలక్ష్మి, ఉద్యాన శాఖ అధికారి రాజా కృష్ణ రెడ్డి, ఇతర హార్టికల్చర్ అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ కోసం సిద్ధమైన న్యాయ వ్యవస్థ

**డిసెంబర్ 13న అన్ని కోర్టు ప్రాంగణాల్లో లోక్ అదాలత్ - క్రిమినల్ , ఎక్సైజ్ కేసుల వేగవంత పరిష్కారంపై దృష్టి**







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 18)** వచ్చే నెల డిసెంబర్ 13న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ కు సంబంధించి జిల్లాలోని పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం కర్నూలు జిల్లా కోర్టులో జరిగింది. ఈ సమావేశానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ జి.కబర్ధి, కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి అధ్యక్షత వహించారు.సమావేశంలో కోర్టుల్లో పెండింగ్లో ఉన్న రాజీకి వచ్చగల కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, ఎక్సైజ్ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. ఈ లోక్ అదాలత్లో వీలైనంత ఎక్కువ కేసులు రాజీ పూర్వకంగా పరిష్కారం కావడానికి పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.అల్లానే, కోర్టు మానిటరింగ్ పోలీసుల ద్వారా కేసుల పురోగతిని సమీక్షించి, అత్యధిక సంఖ్యలో కేసులు పరిష్కారం అయ్యేలా కృషి చేయాలి అని ఆదేశించారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు వినియోగించుకుని తమ కేసులను రాజీ పూర్వకంగా ముగించుకోవాలని జిల్లా జడ్జి కోరారు. సమీక్ష సమావేశంలో పోక్సో కోర్టు అదనపు జిల్లా జడ్జి రాజేంద్ర బాబు, మెజిస్ట్రేట్లు అనిల్ కుమార్, అపర్ణ, అనూష, పత్తికొండ డీఎస్పీ వెంకటరామయ్య, ఆర్లగడ్డ డీఎస్పీ ప్రమోద్ కుమార్, కర్నూలు దిశ సీఐ రామా నాయుడు, ట్రాఫిక్ సీఐ మంసూరుద్దీన్, కర్నూలు%-%నంద్యాల జిల్లా సీఐలు, ఎస్సైలు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# వైద్యుల నిర్లక్ష్యమే నిండు గర్భిణి మృతి

**-నిర్లక్ష్యంపై జైభీమ్ ఎమ్మార్పీఎస్ ఆగ్రహం -మృతురాలి కుటుంబానికి 5 లక్షలు, ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్**





**ఎమ్మిగనూరు, నవంబర్, 18,(రిపబ్లిక్ న్యూస్):**


ఎమ్మిగనూరులోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో జరిగిన దురదృష్టకర సంఘటనపై జైభీమ్ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గం అధ్యక్షులు శవాల బుజ్జి బాబు మాదిగ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత శనివారం ముగితి గ్రామానికి చెందిన మౌనిక అనే గర్భిణీ డెలివరీ విషయంలో ఆసుపత్రి సిబ్బంది, వైద్యుల నిర్లక్ష్య ధోరణి కారణంగా ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని వారు పేర్కొన్నారు.ఇటువంటి నిర్లక్ష్యం వల్ల జరిగిన ఈ సంఘటనపై నిరసన తెలియజేస్తూ, జైభీమ్ ఎమ్మార్పీఎస్ సంఘం తరఫున ఎమ్మార్పీఎస్ నాయకులు ఆసుపత్రి సూపరింటెండెంట్కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు తమ ప్రధాన డిమాండ్లను తెలియజేశారు. నిర్లక్ష్యం కారణంగా ప్రాణాలు కోల్పోయిన మౌనిక కుటుంబానికి తక్షణమే రూ. 5 లక్షల నష్ట పరిహారంతో పాటు ఒక ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని సంఘం నేతలు గట్టిగా డిమాండ్ చేశారు. అంతేకాకుండా, ఇటువంటి విషాద ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ఉండాలంటే, ఆసుపత్రిలో గర్భిణీలు మరియు శిశువుల కోసం ప్రత్యేకంగా శిశుమాత బ్లాక్ను ఏర్పాటు చేయాలని కోరారు. శిశుమాత బ్లాక్ను సపరేట్గా ఏర్పాటు చేయడం వలన ప్రతి గర్భిణీ, శిశువుకు మంచి వైద్యులు అందుబాటులో ఉండి, వారికి మెరుగైన వైద్య సేవలు అందుతాయని సూపరింటెండెంట్కు విన్నవించారు.ఈ ఘటనకు సంబంధించి కర్నూలులోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డిఎంహెచ్వో మరియు కలెక్టర్ కి కూడా వినతిపత్రాలు సమర్పించి, పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రధాన కార్యదర్శి శవాల సత్యానందం, నందవరం మండలం ఇన్చార్జి చింపిరి చిన్న పోతప్ప , నందవరం మండల ప్రధాన కార్యదర్శి శవాల శాంతిరాజు మాదిగ, టౌన్ ప్రధాన కార్యదర్శి సంధ్య పోగు హనుమంతు తదితరులు పాల్గొన్నారు

# సౌదీ బస్సు ప్రమాద మృతులకు కొవ్వొత్తులతో నివాళులు

**కర్నూలులో యునైటెడ్ జర్నలిస్ట్స్ ఫోరం (యుజెఎఫ్) ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి కార్యక్రమం**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 18)** సౌదీఅరేబియాలో సోమవారం జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారిని స్మరించుకుంటూ కర్నూలులో యునైటెడ్ జర్నలిస్ట్స్ ఫోరం (యుజెఎఫ్) ఆధ్వర్యంలో మంగళవారం కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. కర్నూలు కలెక్టరేట్ కార్యాలయం వద్ద గాంధీ విగ్రహం ప్రాంగణంలో వ్యవస్థాపక అధ్యక్షులు నీలం సత్యనారాయణ, జిల్లా సహాయ కార్యదర్శి యు. రాజశేఖర్, కల్లూరు మండలం కార్యదర్శి లోకేశ్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గిలిగిత్త విజయ్కుమార్ నీలం సత్యనారాయణ, వి. విజయ్కుమార్, మాట్లాడుతూ ఇటీవల దేశం, రాష్ట్రాల్లో బస్సు ప్రమాదాలు తీవ్రంగా పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కర్నూలు జిల్లా చెట్లమల్లాపురం, హైదరాబాదు, చేవెళ్ల ఘటనలు మరువకముందే సౌదీ అరేబియాలో జరిగిన ప్రమాదం రెండు తెలుగు రాష్ట్రాలను విషాదంలో ముంచేసిందని పేర్కొన్నారు.ఈ ప్రమాదంలో హైదరాబాద్కు చెందిన 42 మంది ముస్లిం సోదరులు సజీవదహనం కావడం హృదయ విదారకమని అన్నారు. ముఖ్యంగా ప్రైవేట్ ట్రావెల్స్లో వ్యాపార దృక్పథంతో డ్రైవర్లపై ఒత్తిడి పెంచడం వలన అధిక వేగంతో నడపాల్సిన పరిస్థితులు ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.

కేవలం ప్రమాదాల తర్వాత నష్టపరిహారం ప్రకటించడం సరిపోదని, కేంద్రం%-%రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేట్ ట్రావెల్స్పై కఠినమైన నిబంధనలు విధించి, సమయపాలన, భద్రతా ప్రమాణాలు కచ్చితంగా అమలు చేయించే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుజెఎఫ్ జిల్లా నాయకులు పరమేశ్, కిషోర్, సలీం మాలిక్, జేమ్స్, లక్ష్మీనారాయణ, ప్రసాద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నంద్యాల జనసేన నాయకులు మాదాసు గురు బాబు జన్మదిన వేడుకలు.

**నంద్యాల బ్యూరో, నవంబర్ 18,(రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల జనసేన పార్టీ నేత ప్రజా నాయకుడు మారాసు గురుబాబు జన్మదినాన్ని పురస్కరించుకొని నంద్యాల జనసేన పార్టీ కార్యాలయం లో జన సైనికుల కోలాహలం మధ్య జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించి మారాసు గురుబాబు కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా నంద్యాల జనసైనికుడు "క్యాప్చర్ స్టూడియో" అధినేత సుధీర్ మాట్లాడుతూ నంద్యాల రాజకీయాల్లో ఓ కమిట్మెంట్ ఉన్న నాయకుడు ఎవరైనా ఉన్నారు అంటే అది ముమ్మాటికి జనసేన నాయకుడు మారాసు గురుబాబు అన్నారు. సొసైటీలో ప్రజల్లో కుల,మత రాజకీయ పార్టీలకు అతీతంగా గురుబాబు స్నేహపూర్వకంగా నంద్యాల జనసేన పార్టీలో రాజకీయాలు చేస్తూ ప్రజలతో మెలుగుతున్నారని ఉద్యోగం లో మరియు రాజకీయంగా మరిన్ని ఉన్నతస్థానాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నట్లు




తెలిపారు. అనంత టిడిపి సీనియర్ నాయకులు గాలి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎవరైనా తెలిసిన వారికి మాత్రమే అండగా నిలబడతామని కానీ గురుబాబు సాయం అని తన గడప తొక్కిన ప్రతి ఒక్కరికి లేదనకుండా సాయం చేయడం గురు బాబు కే చెల్లిందని అటువంటి వారు రాబోయే కాలంలో జనసేన పార్టీలో నంద్యాల లో ఉన్నతమైన పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. అనంతరం నంద్యాల జనసేన పార్టీ నాయకులు దండు మురళి కృష్ణ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో నాకు అత్యంత సన్నిహితుడు,తమ్ముడు కాపు సంక్షేమసేన - నంద్యాల టౌన్ యువజన అధ్యక్షుడు జనసేన పార్టీ నాయకుడు మారాసు గురుబాబు కొన్ని సంవత్సరాలుగా సొసైటీలో ప్రజల్లో కుల,మత లకు అతీతంగా స్నేహపూర్వకంగా నంద్యాల ప్రజలతో మెలుగుతూ ఉద్యోగంలో మరియు జనసేన పార్టీలో క్రియాశీలకంగా ఉండడం మంచి పరిణామని అన్నారు. జనసేన పార్టీ కోసం నిరంతరం కృషి చేసే మారాసు గురు బాబు లాంటి జనసేన నాయకుడు నంద్యాల లో జనసేన పార్టీలో ఉండడం మనం చేసుకున్న అదృష్టమని జనసేన నాయకులు దండు మురళి కృష్ణ కొనియాడారు. ఇలానే మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు,ఈ కార్యక్రమంలో క్యాప్చర్ స్టూడియో" అధినేత సుధీర్ , భాస్కర్, దినేష్ డాన్, మహేష్, సుమన్ , టిడిపి నాయకులు గాలి చంద్రశేఖర్, జర్నలిస్ట్ పవన్ కుమార్ తదితర కూటమి నాయకులు జనసేనకులు పాల్గొన్నారు.

# పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి

## పరిశ్రమలు ఏర్పాటుతో జిల్లా అభివృద్ధి చెందుతుంది -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, నవంబర్ 18, (రిపబ్లిక్ న్యూస్):** సింగిల్ డెస్క్ విధానం ద్వారా జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి వారి ద్వారా అందిన దరఖాస్తులకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని డ్వామా కార్యాలయంలో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ... జిల్లాలో గత త్రైమాస కాలంలో వివిధ పరిశ్రమల స్థాపనకు అనుమతులు కోరుతూ మొత్తం 686 దరఖాస్తులు అందగా సింగిల్ డెస్క్ విధానంలో ఆయా శాఖల ద్వారా 652 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేశారని 32 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయన్నారు. పరిశీలనలో ఉన్న దరఖాస్తులు అన్నింటి పైన నిర్దిష్ట గడువులోపున తగిన పరిష్కారం అందించాలని పర్యావరణ పరిరక్షణ ఫ్యాక్టరీస్ శాఖల అధికారులను ఆదేశించారు. చిన్నా మధ్యతరహా పరిశ్రమల ప్రోత్సాహం కొరకు పెట్టుబడి రాయితీ పావలా వడ్డీ విద్యుత్తు సేల్ టాక్స్ తదితర రాయితీల



కింద జిల్లాలో ఉత్పాదన సేవా రంగాల్లోని 4, యూనిట్లకు మొత్తం 11.14 లక్షల విలువైన రాయితీ ప్రయోజనాల జారీకి కమిటీ ఆమోదం తెలియజేసింది. పరిశ్రమల ఏర్పాటుతో జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందని జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలన్నారు. ఈ సమావేశంలో సభ్యులందరికీ నూతనంగా ప్రవేశపెట్టిన పారిశ్రామిక విధానాల ఆచరణ కొరకు విడుదల చేసిన విధివిధానాలను వివరించి నూతన పరిశ్రమల స్థాపనకు వారు సహకరించవలసిందిగా జనరల్ మేనేజర్ వారు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఎస్ మహబూబ్ బాషా, ఎల్డిఎం రవీందర్ కుమార్, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈ ఈ కిషోర్ రెడ్డి, డిపిఓ లలిత భాయ్, రవాణా శాఖ అధికారి వివిధ శాఖల జిల్లా అధికారులు పరిశ్రమల అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# హౌసింగ్ స్కీమ్ ద్వారా అర్హులందరికీ ఇంటి స్థలాల మంజూరుకు చర్యలు తీసుకోవాలి

**ప్రతి తాసిల్దార్ కార్యాలయంలో పిజిఆర్ఎస్ అర్జీలు ఆన్లైన్ చేయాలి**

**జిల్లాలో అర్హులందరికీ శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలు అందజేయాలి**

**ప్రతి కార్యాలయం నుంచి ఈ ఆఫీస్ ద్వారా ఫైళ్ళు పంపాలి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, నవంబర్ 18, (రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన హౌసింగ్ కొత్త స్కీమ్ గురించి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి అర్హులకు ఇంటి స్థలాల మంజూరుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తహసీల్దారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తహసీల్దార్లతో పలు రెవెన్యూ అంశాలపై రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించాలనే ఉద్దేశంతో ముందుకు వెళుతుందని హౌసింగ్ నూతన విధివిధానాల ద్వారా రూరల్ పరిధిలో ఉండే లబ్ధిదారులకు 3 సెంట్లు, అర్బన్ పరిధిలో ఉండే లబ్ధిదారులకు 2 సెంట్లు చొప్పున ఇంటి స్థలం కేటాయించడం జరుగుతుందన్నారు. కావున హౌసింగ్ కొత్త స్కీమ్ గురించి ప్రజా ప్రతినిధుల ద్వారా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని తహసిల్దార్లకు సూచించారు. లబ్ధిదారులు ఆయా పరిధిలోని సచివాలయాలలో ఇంటి స్థలాలకు ఆన్లైన్లో అప్లై చేసుకునే విధంగా వారికి తెలియజేయాలన్నారు.ప్రతి సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించే పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజలు ఇచ్చే దరఖాస్తులను ఆన్లైన్ చేసి వారికి రసీదు ఇవ్వాలన్నారు. తాసిల్దార్ కార్యాలయంలో అర్జీదారుల దరఖాస్తులను ఆన్లైన్ చేయకుండా బాధితులకు సకాలంలో న్యాయం చేయకపోవడంతో వారు జిల్లా కేంద్రంలో జరిగే పి జి ఆర్ ఎస్ కార్యక్రమానికి వస్తున్నారన్నారు. ప్రజల సమస్యలు ఆయా మండల పరిధిలో పరిష్కారమైనట్లయితే బాధితులు ఎన్నో వ్యయ ప్రయాసాలకోర్చి జిల్లా కేంద్రాలకు రావాల్సిన అవసరం ఉండదన్నారు. మండల కేంద్రాలలో బాధితుల సమస్యలపై అధికారులు సరిగా స్పందించకపోవడంతో జిల్లా కేంద్రాలకు వస్తున్నారని ఇకనుంచి ప్రతి తాసిల్దార్ కార్యాలయంలో ప్రజలు ఇచ్చే అర్జీని ఆన్లైన్ చేసి వారికి రసీదు ఇచ్చి నిర్దేశించిన గడువు లోపల వారి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. పి జి ఆర్ ఎస్ అర్జీలను నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. జిల్లాలో భూ సమస్యలపై రెవెన్యూ సిబ్బంది వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలన్నారు. పట్టా భూములను 22 ఏ లో చేర్చడానికి వీలు లేదని అలా ఎక్కడైనా జరిగినట్లయితే వెంటనే 22 ఏ లో నుంచి పట్టా భూములను తొలగించాలన్నారు.

ఇకనుంచి కార్యాలయపు ఫైళ్ళన్నీ సంబంధిత అధికారుల ఈ సైన్ తో ఈ ఆఫీస్ ద్వారానే తమకు సమర్పించాలని కలెక్టర్ తాసిల్దార్లను ఆదేశించారు. జిల్లా ర్యాంకింగ్ కూడా ఈ ఆఫీస్ ఫైళ్ళు, సంతృప్త స్థాయిలో ఫిర్యాదుల పరిష్కారంపై ఆధారపడి ఉంటుందన్నారు.

జిల్లాలో శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలకు వచ్చిన దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించి అర్హులందరికీ కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పలు రెవెన్యూ అంశాలపై తహసిల్దార్లకు దిశా నిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, ఆర్డీవోలు, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# పొదుపు సంఘం మహిళలు స్వశక్తితో ఆర్థిక స్వావలంబన సాధించాలి

## -జిల్లా కోపరేటివ్ ఆఫీసర్ ఎన్.రామాంజనేయులు.



**నంద్యాల బ్యూరో, నవంబర్ 18, (రిపబ్లిక్ న్యూస్):** పొదుపు సంఘం మహిళలు స్వశక్తితో ఆర్థిక స్వాలంబన దిశగా ఎదగాలని నంద్యాల జిల్లా కోపరేటివ్ ఆఫీసర్ ఎన్.రామాంజనేయులు పొదుపు సంఘం మహిళలకు పిలుపునిచ్చారు. 72వ సహకార వారోత్సవాల్లో భాగంగా నంద్యాల పట్టణంలోని




వైయస్సార్ నగర్ %శ్రీశీ% కోయిలకుంట్ల కోపరేటివ్ బ్యాంకు ఆధ్వర్యంలో,మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకట దాస్ సహకారంతో స్త్రీ శక్తి యొక్క ప్రాముఖ్యత మరియు పొదుపు మహిళల అభివృద్ధి గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కోపరేటివ్ అధికారి రామాంజనేయులు మాట్లాడుతూ మహిళలు బ్యాంకు రుణాల సహకారంతో స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా మహిళలు తన కాళ్ళపై తను నిలబడేలా తయారవ్వాలని తద్వారా కుటుంబానికి సమాజానికి తోడ్పాటుగా ఉంటారని ఆయన అన్నారు. అనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరం లో పలువురు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ సహకార అధికారి టి.రుక్సానాబేగం, కోవెలకుంట్ల కోపరేటివ్ బ్యాంక్ సీఈవో సివి కృష్ణమూర్తి, బైరమల్ స్ట్రీట్ బ్రాంచ్ మేనేజర్ నాగరాజు, మురళీకృష్ణ, ఫక్రుద్దీన్, సంధాని భాష తదితరులు పాల్గొన్నారు.

# 2018 సంవత్సరంలో జరిగిన హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

## రూ.2000/- జరిమాన విధించిన న్యాయస్థానం




**నంద్యాల క్రైం, నవంబర్ 18, (రిపబ్లిక్ న్యూస్):** పిర్యాదు టి.అంజమ్మ నిందితుడు సింధే ధనోజీ రావు జూపాడుబంగ్లా గ్రామం చెందిన ధనోజీ రావు భార్య వేరే వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకొని వెళ్ళిపోయిందని 08-10-2018 వ తేదీన తెల్లవారుజామున భార్యపై అనుమానంతో తన కూతురు సింధే నిఖిత కొడుకు సింధే మధు చరణ్, వయసు: 04సం లు, తన ఇంటికి దగ్గరలో గల నీటి కుంటలో ముంచి చంపినాడ్న ఫిర్యాదు మేరకు తండ్రి సింధే ధనోజీ రావు పై జూపాడుబంగ్లా పోలీస్ స్టేషన్ నందు అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ అశోక్ కేసును నమోదు చెయ్యడం జరిగింది. దర్యాప్తు అధికారులు కోర్టు నందు చార్జి షీటు దాకలు చెయ్యగా ప్రస్తుత జూపాడుబంగ్లా సబ్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున పర్యవేక్షంలో సాక్షులను కోర్టు నందు హాజరుపరచగా, నేరారోపణ నిరూపణ కావడంతో ముద్దాయి సింధే ధనోజీ రావు కు జీవిత ఖైదు శిక్షతో పాటు రూ 2000/- లను జరిమానా విధించిన విదించడం జరిగింది.

# నంద్యాల మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ

**ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడి చట్టపరిధిలో వారి సమస్యలు పరిష్కరించాలి నేర చరిత్ర, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి కదలికలపై నిఘా ఉంచాలని ఆదేశాలు**

**పలు రికార్డులు పరిశీలన.... - జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్**






**నంద్యాల క్రైం, నవంబర్ 18, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ ను నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాన్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ స్టేషన్ కు వచ్చిన బాధితులతో మాట్లాడి వారి సమస్యను తెలుసుకొని తక్షణమే చట్ట పరిధిలో పరిస్కరించేలా ఆదేశిస్తు పోలీసుల పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్ పరిసరాలు,లాకప్ గదులు,రికార్డి రూమ్,డ్యూటి రోస్టర్, జనరల్ డైరీ,నేరస్తుల రికార్డులు,ప్రాపర్టీ రిజిస్టర్, ఎఫ్.ఐ.ఆర్ ఇండెక్స్ తో పలు కేసుల దస్త్రాలను పరిశీలించారు. అనంతరం రికార్డులు ఎప్పటికప్పుడు అప్డేట్ లో ఉంచుకోవాలన్నారు. స్టేషన్ నందు 112 టోల్ ఫ్రీ నంబర్ కు ఉపయోగించే ట్యాబ్ లు,ఫింగర్ ప్రింట్ డివైజ్ లు ,వాటిని సిబ్బంది ఉపయోగిస్తున్న పనితీరుపై ఆరా తీసి, రాతి బీట్ పోలీసులు తప్పనిసరిగా ఉపయోగించాలని పలు సూచనలు చేయడం జరిగింది. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా స్టేషన్ పరిదిలోని వార్డులలో సంచరించి ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలన్నారు. నేర నియంత్రణలో సీసీ కెమెరాల ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ఫిర్యాదులపై సత్వరం స్పందించి ఫిర్యాదిదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి,క్షుణ్ణంగా విచారించి నిర్దిష్ట సమయంలో చట్ట పరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు. పాత నేరస్థులు, నేర చరిత్రగల వారు, అనుమానితులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి వివరాలపై ఆరా తీశారు. వారి కదలికలపై నిఘా ఉంచాలని పోలీసు అదికారులను ఆదేశించారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

## జోగుపేట మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో
# నాశ ముక్తు భారత్ అభియాన్ కార్యక్రమం



**ఆందోల్ ప్రతినిధి నవంబర్ 18( రిపబ్లిక్ న్యూస్ )**
ఈరోజు జోగిపేట పట్టణంలో మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో ఆఫీస్ సిబ్బందితో విద్యార్థి విద్యార్థినులతో కలిసి అంబేద్కర్ చౌరస్తా నుంచి బసవేశ్వర విగ్రహం వరకు బసవేశ్వర విగ్రహం నుంచి హనుమాన్ టెంపుల్ వరకు శాంతియుతంగా ర్యాలీగా వస్తు మాదకద్రవ్యాలను నివారించాలి సమాజాన్ని కాపాడాలి డ్రగ్స్ ను అరికట్టాలి యువతను కాపాడాలి అనే నినాదాలతో శ్లోకం ఇస్తూ సాగినటువంటి ర్యాలీ హనుమాన్ టెంపుల్ వద్ద మానవహారాన్ని చేస్తూ మున్సిపల్ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులతో సమాజంలో మాదకద్రవ్యాలు తీసుకోవడంలో యువత చాలా నాశనానికి గురవుతున్నది దాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి ఆదేశాల్లో భాగంగా నాశ ముక్తు భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సమాజాన్ని యువతను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నది కాబట్టి మాదకద్రవ్యాలు అమ్మినచో మాదకద్రవ్యాలు విక్రయించినచో కనిపిస్తే అధికారులకు ఫిర్యాదు చేసినట్లయితే సమాజానికి మనమే మార్పుగా కావాల్సిన సందర్భం మనమే తీసుకోవాలి కాబట్టి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది





# కొనసాగుతున్న బి.సి మహిళ నిరాహార దీక్ష




**మల్లాపూర్ నవంబర్ 18 ( రిపబ్లిక్ న్యూస్):** అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ యంపిటిసి గడ్డం శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి తనను మానసికంగా శారీరకంగా హింసిస్తున్నాడని మల్లాపూర్ మండలం రేగుంట గ్రామానికి చెందిన ఇనుగుర్తి సరిత అనే మహిళ గత కొద్ది రోజులుగా దీక్ష చేస్తున్న విషయం విదితమే. ఈ రోజు దీక్ష చేస్తున్న సరిత ని మండల బిఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ సరితను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని లేకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ముద్దం శరత్ గౌడ్, పెద్దిరెడ్డి లక్ష్మణ్, బండి లింగాస్వామి గౌడ్, మాకల సతీష్, మాజీ సర్పంచులు రంగు రామగౌడ్, నిమ్మల భూమరెడ్డి, కుందేళ్ళ నర్సయ్య, రాజోజి రాజన్న, గనవేని మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు పలకలు, పెన్నులు, పుస్తకాలు పంపిణీ



**మల్లాపూర్ నవంబర్ 18 ( రిపబ్లిక్ న్యూస్)** గురుగుబెల్లి నర్సింగరావు S G T ( రేగుంట) గారు Mpps వేంపల్లి పాఠశాలలోని 120 మంది విద్యార్థులకు తన మనవరాలు బోధిక్ష పుట్టిన రోజు సందర్భంగా పలకలు, డిక్షనరీ లు పెన్నులు పెన్సిల్లు, ఎక్కాల పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా M.E.O దామోదర్ రెడ్డి గారు, ఇంచార్జి ప్రధానోపాధ్యాలు రాజేష్ గారు , PRTU మల్లాపూర్ అధ్యక్షుడు ఏనుగందుల శ్రీనివాస్ గారు , మాజీ ఎంపీటీసీ బిట్ల నరేష్ గారు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ గారు, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు దత్తాత్రి గారు, ఉపాధ్యాయులు హరీశ్ ఉపాధ్యాయురాలు ప్రవళిక ,జ్ఞానేశ్వరి లు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు పలకలు, పెన్నులు, పుస్తకాలు పంపిణీ



**మల్లాపూర్ నవంబర్ 18 ( రిపబ్లిక్ న్యూస్)**గురుగుబెల్లి నర్సింగరావు G T ( రేగుంట) గారు Mpps వేంపల్లి పాఠశాలలోని 120 మంది విద్యార్థులకు తన మనవరాలు బోధిక్ష పుట్టిన రోజు సందర్భంగా పలకలు, డిక్షనరీ లు పెన్నులు పెన్సిల్లు, ఎక్కాల పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా M.E.O దామోదర్ రెడ్డి గారు, ఇంచార్జి ప్రధానోపాధ్యాలు రాజేష్ గారు , PRTU మల్లాపూర్ అధ్యక్షుడు ఏనుగందుల శ్రీనివాస్ గారు , మాజీ ఎంపీటీసీ బిట్ల నరేష్ గారు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ గారు, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు దత్తాత్రి గారు, ఉపాధ్యాయులు హరీశ్ ఉపాధ్యాయురాలు ప్రవళిక ,జ్ఞానేశ్వరి లు పాల్గొన్నారు.

# వైద్య విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

## మెదక్ మండలంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ మెడికల్ కళాశాల, నిర్మాణం పూర్తి దశలో ఉన్న క్రిటికల్ కేర్ సెంటర్, మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 18 ( రిపబ్లిక్ న్యూస్**
వైద్య విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, అత్యంత నాణ్యత ప్రమాణాలతో క్రిటికల్ కేర్ సెంటర్ నిర్మాణం చివరి దశలో ఉందని, ప్రసూతి, శిశు వైద్య విభాగాలను బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మెదక్ పట్టణ పిల్లికోట్టాల్. మెడికల్ కళాశాల ,క్రిటికల్ కేర్ సెంటర్, మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని మంగళ వారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మిక తనిఖీ చేశారు.
ముందుగా మెడికల్ కళాశాలలో తరగతి గదులు,ల్యాబులు, డెమోరూమ్లు ,లైబ్రరీ లను పరిశీలించారు. విద్యార్థులతో ఇంటరాక్ట్ అయ్యారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మొదటి సం: లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు.మెడికల్ విద్యార్థులు ర్యాగింగ్ కు దూరంగా ఉండాలని,ర్యాగింగ్ చట్టాలు కఠినంగా ఉన్నాయని విద్యార్థులకు సూచించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ వైద్య విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా,అన్ని సౌకర్యాలు కల్పించాలని, ఈ నెలలోనే రెండవ సంబీ విద్యార్థులకు తరగతులు ప్రారంభం కావడం తో వారికి హాస్టల్ సదుపాయం, ప్రశాంత వాతావరణం లో తరగతులు,ప్రాక్టికల్స్, డెమో లు నిర్వహించి ఉన్నత వైద్య విద్యార్థులు గా తీర్చి దిద్దాలన్నారు. మెడికల్ కళాశాల లో ఏవైనా పెండింగ్ పనులుంటే వెంటనే పరిష్కరించలని అధికారులను ఆదేశించారు.నిర్మాణం చివరి దశలో ఉన్న క్రిటికల్ కేర్ సెంటర్ ను పరిశీలించారు. తొందరలో పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు.మాతా శిశు కేంద్రంలో రోగులతో మాట్లాడి మెరుగైన వైద్య సేవలో అందుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి శ్రీరామ్ ,ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ నితిన్ కాబ్రా, సూపర్డెంట్ సునీత, డి సి హెచ్ ఎస్ శివ దయాల్, వివిధ,ప్రొఫెసర్లు,, ఆరోగ్య శాఖా అధికారులు పాల్గొన్నారు.

# జోగిపేటకు బస్సు డిపో మోక్షం ఎప్పుడో

**ఆందోల్ ప్రతినిధి నవంబర్ 18( రిపబ్లిక్ న్యూస్ )**
ఆందోల్ నియోజకవర్గ కేంద్రమైన జోగిపేట పట్టణానికి నిత్యం వేల సంఖ్యలో ప్రజలు వస్తూ పోతూ ఉంటారు జిల్లాలోని అతిపెద్ద నియోజకవర్గమైన ఆందోల్ 9 మండలాలతో కు డుకుని ఎక్కడికి వెళ్లాలన్న జోగుపేట పట్టణానికి అది షాపింగ్ చేయడానికి కానీ ఏదైనా సమస్య ఉంటే అన్ని అధికార హెడ్ ఆఫీస్ లు జోగిపేట్ లో ఉండడంతో చుట్టూ ఉన్న మండలాల నుంచి నిత్యం అనేక రకాలుగా ప్రజలు వస్తుంటే పెద్ద రద్దీగా మారుతుంది గత ప్రభుత్వం నుంచి మొదలు పెడితే అనేకసార్లు అధికారులు వచ్చి కచ్చితంగా ఆందోల్ మండలానికి డిపో అవసరం అని పలుమార్లు చెప్పినప్పటికీ పేపర్లో రాయడానికి పనికొస్తున్నాయి తప్ప ఎప్పుడు డిపో మోక్షం లభిస్తుంది అని చెట్టు ప్రక్కల ఉన్న మండలాల నుంచి మొదలు పెడితే పట్టణంలో ఉన్నటువంటి ప్రజలు కూడా డిపో ఎప్పుడు నిర్మిస్తారో అని ఆశావాహులు చాలా ఎదురు చూస్తున్నారు ఇప్పుడైనా నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచి మినిస్టర్గా బాధ్యతలు నిర్వహిస్తున్న దామోదర్ రాజనర్సింహ



ఆరోగ్యశాఖ మంత్రిగా ఉన్నందున ఆయన ఆధ్వర్యంలో నియోజకవర్గానికి బస్సు డిపో ను తీసుకొస్తారని పలు పార్టీల నాయకులు పలు ప్రజా సంఘాల నాయకులు ప్రజలు కోరుకుంటున్నారు మంత్రిగారు స్పందించి జిల్లాలో అతిపెద్ద నియోజకవర్గమైన ఆందోల్ కు బస్సు డిపో మంజూరు చేయించి తీసుకువస్తారని నియోజకవర్గ ప్రజలు ఆశిస్తున్నారు

# రోడ్డుపై వెళ్తుంటే ప్రాణాలు అర చేతిలో





**ఆందోల్ ప్రతినిధి నవంబర్ 18( రిపబ్లిక్ న్యూస్ )**
ఆందోల్ మండలం ఆందోల్ బస్ స్టాప్ దగ్గర నుండి ఆందోల్ రెసిడెన్షియల్ స్కూల్ ముందు నుంచి పాలిటెక్నిక్ కాలేజ్ దాటేంతవరకు రోడ్డు పనులు చేస్తున్నటువంటి కాంట్రాక్టర్ నిర్లక్ష్యం తోటి ఆయనకు కనబడుతున్నదా లేదా అనే అభిప్రాయం రోడ్డుపై తిరుగుతున్నటువంటి ప్రజలకు వస్తుంది అటువైపు నుంచి వస్తూపోతున్న వారికి ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న ఆలోచనలో ప్రజలు వస్తూ పోతున్న సందర్భంలో దుమ్ము ధూళితో కళ్ళు తెరవాలన్నా పెద్ద భయంకరంగా అవతరించింది కావున ఇబ్బందికరంగా ఉన్నటువంటి రోడ్డు మరమ్మత్తు పనులను ప్రజలకు వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని స్థానికంగా ప్రజలుకోరుకుంటున్నారు రోడ్డు పనులు చేస్తున్న కాంట్రాక్టర్ స్పందించి ఎక్కడెక్కడ బ్రేక్స్ ఉన్నాయో వాటిని వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని వస్తూ పోతున్న ప్రజలు అమ్మో దండం అయ్యో దండం అన్నట్టు చెప్పుకుంటూ పోతున్నారు దీన్ని పరిగణలోకి తీసుకొని పూర్తి చేయాలని విజ్ఞప్తి

# రాయికల్ ప్రభుత్వ పాఠశాలలో మాదకద్రవ్యాలు నిరోధించడం పై ప్రతిజ్ఞ

**రాయికల్ పట్టణం,నవంబర్ 18, ( రిపబ్లిక్ న్యూస్)**
మాదకద్రవ్యాల అలవాటుతో ఆరోగ్యము చెడిపోతుందని మాదకద్రవ్యాలను నిరోధించడానికి కలిసికట్టుగా కృషి చేయాలని రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేశారు
ఈ.సందర్భంగా పాఠశాల సముదాయం ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్ మాట్లాడుతూ గంజాయి, బీడీ సిగరెట్ గుట్కా తదితర




మాదకద్రవ్యాల వినియోగం వల్ల బాలబాలికల భవిష్యత్ నాశనమవుతుందన్నారు
ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. దీనికి సంబంధించిన ప్రతిజ్ఞను తెలుగు ఉపాధ్యాయులు చెరుకు మహేశ్వర శర్మ చేయించారు ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గట్టు రమేష్ నర్సయ్య ఉపాధ్యాయులు పి.రమేష్ వేల్పుల గంగా రాజం రాజు మహ్మద్ ఎ.రజిత యస్.శోభ తదితరులు పాల్గొన్నారు

ప్రజా రిపబ్లిక్



# రాయికల్ ప్రాథమిక సహకార సంఘంలో రైతులకు
# ఆయిల్ ఫామ్ పంట పై అవగాహన కార్యక్రమం





**రాయికల్ పట్టణం,నవంబర్ 18, ( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం పాక్స్ నందు ఉద్యాన, వ్యవసాయ సహకార శాఖ లోహియా ఎడిబుల్ ఆయిల్స్ కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ పామ్ పంటపై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగిందిఈ సందర్భంగా నియోజకవర్గ ఉద్యాన అధికారి కందుకూరి స్వాతి మాట్లాడుతూ ఆయిల్ పామ్ మొక్క నాటిన 3 సంవత్సరాలనుండి దిగుబడి ప్రారంభమై 30 సంవత్సరాల వరకు కొనసాగునని తెలిపారు మొక్కలను 90% సబ్సిడీ పై 20 రూ./- లకే ఇస్తున్నామని, డ్రిప్ పై 80%-100% సబ్సిడీ అందిస్తున్నామని, ప్రతి ఎకరానికి 4200/- సంవత్సరానికి చొప్పున 4 సంవత్సరాల వరకు నిర్వహణ ఖర్చులు చెల్లిస్తున్నామని జిల్లాలో ఇప్పటివరకు 5000 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలు ఉన్నాయని వరి పంటతో పోలిస్తే అకాల వర్షాలు వడగళ్ళ వానలవల్ల నష్టం ఉండదని, కోతుల బెడద ఉండదని1993 ఆయిల్ పామ్ చట్టం ప్రకారం గెలలను ప్రభుత్వం నిర్ధారించిన రేట్ కు కంపెనీ కొనుగోలు చేస్తుందని, ప్రస్తుతం టన్ను ధర 19700/- ఉందని తెలిపారు.వ్యవసాయ అధికారి ముక్తీశ్వర్ మాట్లాడుతూ రైతులు వరి కొయ్యకాలు కాల్చవద్దని, భూసారం పెంచుకోవాలని, కోతుల బెడద లేని ఆయిల్ పామ్ పంట నాటుకోవాలని సూచించారుఈ కార్యక్రమం లో ఉద్యాన అధికారి కె. స్వాతి,వ్యవసాయ అధికారి ముక్తీశ్వర్, ఉద్యాన విస్తరణ అధికారి రాజేష్, రాయికల్ ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, వైస్ చైర్మన్ బేతి మోహనరెడ్డి, సీఈఓ ఎలిగేటి రవికుమార్, మాజీ చైర్మన్ పడిగెల రవీందర్ రెడ్డి,లోహియా కంపెనీ ప్రతినిది గణేష్, కుమార్ డ్రిప్ కంపెనీ సిబ్బంది తిరుపతి మరియు రైతులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం ఆత్మగౌరవం కోసం దళిత గిరిజన మైనార్టీలపై దాడులను ఖండిస్తూ
# సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో డిప్యూటీ తాహసిల్దార్ కి వినత పత్రం






**గుత్తి నవంబర్ 18 (రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుత్తి మండలం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో సామాజిక న్యాయం ఆత్మగౌరవం కోసం దళిత గిరిజన మైనార్టీలపై దాడులను ఖండిస్తూ జన గణన లో కుల గణన చేపట్టాలని కోరుతూ గుత్తి తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలియజేయడం జరిగింది నిరసన తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ పరిస్థితులలో భారత రాజ్యాంగ ప్రజాస్వామ్య హక్కులను హరించే దుష్టశక్తులను తిప్పికొట్టేందుకు ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు లౌకిక శక్తులను కాపాడేందుకు మనమంతా నడుము కట్టాలి అదేవిధంగా మన రాష్ట్రంలో దాదాపు 143 వెనుకబడిన కులాలు ఉన్నాయి గత స్థానిక సమస్త ఎన్నికల్లో బీసీల కేటాయించిన స్థానాలు దానాలు తగ్గించడం వల్ల వేల సంఖ్యలో స్థానిక సంస్థలకు చెందిన పదవులను కోల్పోవడం జరిగింది తెలంగాణలో ప్రభుత్వ జనాభా లెక్కలకు అనుగుణంగా చేపట్టిన లెక్కల సందర్భంగా కులగలనా చేపట్టి అందుకు అనుగుణంగా ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు స్థానిక సంస్థల్లో సీట్లు కేటాయి కేటాయిస్తూ అసెంబ్లీలో రెండు బిల్లులు ఆమోదించింది అదేవిధంగా మన ఆంధ్రప్రదేశ్లో కూడా జనగణన కులగనన చేపట్టి కులాలకు ప్రతిపాదించిన బీసీలకు స్థానిక సంస్థల్లో సీట్లు కేటాయించాలని సిపిఐ డిమాండ్ ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఆధ్వర్యంలో మండల కార్యదర్శి అధ్యక్షతనలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పట్టణ కార్యదర్శి రాజు యాదవ్ మండల కార్యదర్శి జి రామదాస్ మండల సహాయ కార్యదర్శిలు నరసింహయ్య వెంకట్రాముడు పట్టణ సహాయ కార్యదర్శిలు నజీర్ మహమ్మదా ఏఐటిసి ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు రజాక్ సూరి మమ్మద్ నగదాని రామంజి సీనియర్ నాయకులు రామకృష్ణ టి భాష గోపాల్ బెస్త శివకుమార్ తదిరులు పాల్గొన్నారు తదిరులు పాల్గొనడం జరిగింది

# గుత్తిలో రేపు వైస్సార్సీపీ ఆధ్వర్యంలో
## కోటి సంతకాల సేకరణ.



**గుత్తి నవంబర్ 18 (రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని వైయస్సార్ విగ్రహం దగ్గర బుధవారం వైస్సార్సీపీ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ఆదేశాల మేరకు రాష్ట్ర పంచాయతీరాజ్ అధ్యక్షుడు వెన్నపూస రవీంద్ర రెడ్డి ఆదేశాల మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపడుతున్నామని మంగళవారం రాష్ట్ర పంచాయతీరాజ్ వింగ్ జాయింట్ సెక్రటరీ సివి రంగారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ వింగ్ జాయింట్ సెక్రటరీ సివి రంగారెడ్డి,రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి మైనుద్దీన్,ఉపాధ్యక్షుడు రంగస్వామి మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి, గుంతకల్ మాజీ ఎమ్మెల్యే వెంకట్రాంరెడ్డి ఆదేశాల మేరకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపడుతున్నామని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైసీపీ ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి హాజరవుతున్నారని కార్యకర్తలు, అభిమానులు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు క్రషర్ మధుసూదన్ రెడ్డి,రాష్ట్ర పంచాయతీరాజ్ వింగ్ జాయింట్ సెక్రటరీ సివి రంగారెడ్డి,రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి మైనుద్దీన్,పట్టణ మరియు మండల ఉపాధ్యక్షులు రంగస్వామి,నేమతాబాద్ రఘునాథరెడ్డి, మాజీ పట్టణ కన్వీనర్ హుస్సేన్ పీరా, జిల్లా నాయకులు గురు ప్రసాద్ యాదవ్, దస్తగిరి,హరి జిరాక్స్ అధినేత రామ సుబ్బారెడ్డి,జీపు రమణ,రమేష్ రెడ్డి, బళ్లారి హరినాథ్ రెడ్డి,ఎల్ఐసి హరినాథ్ రెడ్డి,కౌన్సిలర్లు వాల్మీకి శివ, వరదరాజులు,రమణ,వెంకటసుబ్బయ్య యాదవ్,యువనాయకుడు చెట్నేపల్లి నాగేంద్ర,అరటి పండ్ల చంద్ర,వైసిపి మైనారిటీ టౌన్ ప్రెసిడెంట్ కటిక అన్వర్,వైసిపి మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ కటిక మున్వర్, డిష్ అన్వర్,వైసీపీ జిల్లా మైనారిటీ నాయకులు వైఎండి ఫయాజ్, వెల్డింగ్ రవూఫ్,అబ్దుల్,బ్రహ్మకుమార్ మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మంచి మనసున్న
## ప్రజానాయకుడు నాయకురాలు
# అల్మైపేట గ్రామ సర్పంచులు



**ఆందోల్ ప్రతినిధి నవంబర్ 18( రిపబ్లిక్ న్యూస్ )** ఆందోల్ మండలం అల్మాయిపేట గ్రామంలో గల గల చిన్నా పెద్ద వయసుతో సంబంధం తేడా లేకుండా అధికారంలో ఉన్న అధికారంలో లేకున్నా ప్రజా సేవే నా అంతిమ లక్ష్యం ప్రజల కోసం ఎంతవరకైనా నా శక్తి వంచన ఉన్నంతవరకు వారికోసం శ్రమిస్తా వారికోసం అండగా ఉంటా వారి కోసం పోరాటం చేస్తా ఇవే కాకుండా రాత్రి పగలు తేడా లేకుండా నా ప్రజలకు ఏదైనా ఆపద వస్తే అన్నా తమ్మి నాయనా అని పలకరిస్తే చాలు వాళ్లు పలకరించే లోపే ముందుండి వారి సమస్యను నా భుజాలపై ఎత్తుకొని పరిష్కరించడంలో ముందుంటా వారి యొక్క బాగు ఒగులు చూసుకోవడంలో ముందు ఉంటానని ఎవరి కడిగిన చెప్పే ఒకే ఒక్క మాట బుడ్డోల్ల రవి శంకర్ బాలమణి దగ్గరికి వెళితే చేయి చాపలసిన అవసరం ఉండదు ఆయన అర్థం చేసుకునే శక్తి ఆ దేవుడు ఎలా కలిగించిండో తెలియదు కానీ సహాయం చేయడంలో సేవా కార్యక్రమం చేయడంలో ముందుండి నడవడం ఆయన యొక్క నిజాయితీ అది ఇంకెంతో ముందుకు కొనసాగాలని అల్మాయిపేట గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు

# యాలాల నూతన ఎంపీడీఓ గా సంపత్ కుమార్ శర్మ

### ఇక్కడ పనిచేసిన పుష్ప లీల ను పంచాయత్ రాజ్ కమీషనర్ ఆఫీస్ కు అటాచ్ చేసిన కలెక్టర్





**యాలాల...నవంబర్ 18. (రిపబ్లిక్ న్యూస్ )..** వికారాబాద్ జిల్లా యాలాల మండల నూతన ఎంపీడీఓ గా సంపత్ కుమార్ శర్మ మంగళవారం బాధ్యతలు స్వీకరించాడు. ఇక్కడ ఇంతకు ముందు యాలాల ఎంపీడీఓ గా పనిచేసిన పుష్ప లీలను పంచాయత్ రాజ్ కమిషనర్ కార్యాలయం నకుజిల్లా కలెక్టర్ అటాచ్ చేశారు. నూతన ఎంపీడీఓ గా బాధ్యత లు స్వీకరించిన సంపత్ కుమార్ వనస్థలిపురం నుండి తాండూర్ ఎంపీడీఓ కార్యాలయం సూపరింటెండెంట్ గా పదోన్నతి పై వచ్చాడు. కాని కొద్ది గంటల్లోనే యాలాల ఎంపీడీఓ గా పూర్తి స్థాయి అదనపు బాధ్యతలు అప్పగించడం జరిగింది. దీంతో ఆయన మంగళవారం యాలాల ఎంపీడీఓ కార్యాలయం లో బాధ్యతలు స్వీకరించాడు. ఈ కార్యక్రమం లో కార్యాలయం సూపరింటెండెంట్ యాదగిరి, మండల పంచాయతీ కార్యదర్శులు కార్యాలయం సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో శ్రీనివాస్, వెంకటప్ప, చారీ, రవీందర్, సుధాకర్, మొన్యా నాయక్, తదితరులు మరియు ఎంపీడీఓ కార్యాలయం సిబ్బంది సాయి, జానీ, జగ్గు తదితరులు ఉన్నారు.

# నిధులు లేక దివాలా తీసిన
# మండల ప్రజా పరిషత్ కార్యాలయలు



**ఆందోల్ ప్రతినిధి నవంబర్ 18( రిపబ్లిక్ న్యూస్)** మండల ప్రజా పరిషత్ కార్యాలయాలు గత సంవత్సర కాలం నుంచి నిధులు లేక ఆఫీసులో దివాలా తీసిన పరిస్థితి దిగజారాయి విధులు నిర్వహిస్తున్న అధికారులు ఏ పని చేద్దామన్న డబ్బులతో కూడిన పనులు కాబట్టి చాలీచాలని జీతాలతో జీతాల డబ్బులు వెచ్చించి వివిధ పనులకు వారి యొక్క జీతం డబ్బులను చెల్లించి విధులు నిర్వహిస్తఉన్నారు ఇంకా కొంత మందికి వేతనాలు రాక అప్పులు చేసే పరిస్థితి వచ్చింది గ్రామాలలోకి వెళితే ఏమైనా పనులు చేయాలంటే వాళ్ళ ముందు కనబడే సమస్య నిధులు అవి లేని పరిస్థితిలో ఏం చేయాలో తోచక లబోదిబో మంటున్నఅధికారులు ఎప్పుడెప్పుడు నిధులు వస్తాయి వేతనాలు వస్తాయి అని పడి కాపులు పడుతున్న అధికారుల పరిస్థితి చూస్తే శరన్న గోచరంగా కనబడతాఉంది ప్రభుత్వం వెంటనే మండల ప్రజా పరిషత్ కార్యాలయాలకు నిధులు విడుదల చేయాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు

# యాలాల మండల పరిధిలోని రాజీవ్ కాలనీ లో చోరీ

### బంగారం, వెండి దొంగతనం



**యాలాల.. నవంబర్ 18 (రిపబ్లిక్ న్యూస్ )..** వికారాబాద్ జిల్లా యాలాల మండల పరిధిలో ని రాజీవ్ కాలినీ లో దొంగతనం జరిగింది. యాలాల ఎస్సై విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం రాజీవ్ కాలనీ లో నివసించే పోతుల బుజ్జమ్మ అందాజ 10 గంటల 30 నిముషాలకు షాప్ కు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చేసరికి గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళం విరగొట్టి ఇంట్లోని బీరువాలో తాళం విరగొట్టి అందులో గల సుమారు 3 తులాల బంగారు నగలు, అందాజ 50 తులాల వెండి ని దింగిలించారని మంగళవారం ఫిర్యాదు అందగా క్లూస్ టీం ను పిలిపించి విచారణ జరిపి కేసు నమోదు చేశామని, విచారణ జరుపుతామని ఎస్సై విఠల్ రెడ్డి తెలిపాడు.

# హనుమాన్ దేవాలయం ధ్వజ స్థంభ మరియు
# బొడ్రాయి మొదటి వార్షికోత్సవాలు

### యాలాల మండల కేంద్రం లో బుధవారం నుండి మూడు రోజుల పాటు
### మూడు రోజుల పాటు భజనలు





**యాలాల.. నవంబర్ 18.(రిపబ్లిక్ న్యూస్ ).** వికారాబాద్ జిల్లా యాలాల మండల కేంద్రం లో గల హనుమాన్ దేవాలయ ధ్వజ స్థంభం మరియు బొడ్రాయు మొదటి వార్షికోత్సవం బుధవారం నుండి ప్రారంభం. యాలాల మండల కేంద్రం లో గల హనుమాన్ దేవాలయం ధ్వజ స్థంభం మరియు బొడ్రాయి మొదటి వార్షికోత్సవం బుధవారం నుండి మూడురోజుల పాటు జరుగుతాయని హనుమాన్ దేవాలయం కమిటీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి రోజు బుధవారం గణపతి పూజ, నవగ్రహ పూజ, రెండవ రోజు గురువారం అభిషేకం మరియు పూజ, మూడవ రోజు శుక్రవారం బొడ్రాయి కి నీటి తో అభిషేకం పూజలు అనంతరం మహాప్రసాదం ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మూడవ రోజు గ్రామస్థులు అందరూ బొడ్రాయు పై నీటిని పోసి ధన్యులు కావాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఈ మూడు రోజుల పాటు రాత్రి భజన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అలాగే మూడు రోజుల పాటు జరిగే పూజా కార్యక్రమంలో గ్రామస్థులు అందరూ పాల్గొని దేవుని కృప కు పాత్రులు కాగలరని అందరూ పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరినారు.

### రాయికల్ మున్సిపాలిటీ కార్యాలయంసిబ్బంది

## నసా మాధక ద్రవ్యాలపై ప్రతిజ్ఞ



**రాయికల్ పట్టణం,నవంబర్ 18, ( రిపబ్లిక్ న్యూస్)**
మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్ నాశనమ వుతుందని మాదకద్రవ్యాల నివారణకు సమష్టిగా కృషి చేయాలని మున్సిపల్ కమిషన ర్ మనోహర్ గౌడ్ సూచించారు మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ మాట్లాడుతూ గంజాయి ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ నాశనమవుతుందన్నారు తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్పవాళ్ళను చేయాలనే ఆశతో ఉంటే కొంత మంది యువత నస గంజాయి డ్రగ్స్‌కు అలవాటుపడుతున్నారు ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు దీనికి సంబంధించిన ప్రతిజ్ఞ ను సీనియర్ అసిస్టెంట్ హరీశ్ చదివి వినిపించారు ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వెంకట్ సీనియర్ అసిస్టెంట్ హరీష్ అశ్విని బిల్ కలెక్టర్లు నరేష్ సుదర్శన్ ప్రసాద్ ఆపరేటర్ ప్రత్యూష కంప్యూటర్ ఆపరేటర్ శ్రీకాంత్ శ్రీను రాకేష్ జూనియర్ అసిస్టెంట్ అశోక్ సుష్మ రాజకుమార్ కళ్యాణ్ అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మి జవాన్ వినయ్ కార్యాలయాసిబ్బంది మెప్మా సీ%శీ% ఆర్పీ లు పాల్గొన్నారు

## నాసా మాధక ద్రవ్యాలపై ఇటిక్యాల్ మోడల్ స్కూల్లో విద్యార్థులతో ప్రమాణం



**రాయికల్ పట్టణం, నవంబర్ 18, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల తెలంగాణ మోడల్ స్కూల్లో నాసా మాధక ద్రవ్యాలు గంజాయి వంటి డ్రగ్స్ పై ప్రమాణం చేయించడం జరిగింది ఇంచార్జి ప్రిన్సిపాల్ పి నర్సయ్య మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి మంచి గుణగణాలు కలిపితే రాబోయే రోజుల్లో మంచి భవిష్యత్తును సంపాదించుకోవచ్చని నషా మత్తు పదార్థాలకు అలవాటు పడద్దని ఈ దశ అనేది పిల్లలకు బాగే ఉంటాయి కానీ మనము ఇప్పుడే నిర్మితమవుతున్నామని విషయాన్ని మర్చిపోతున్నారని అలా కాకుండా విద్యార్థులు మంచి భవిష్యత్తును కోరుకోవాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు ఈ కార్యక్రమం లో వ్యాయామ ఉపాధ్యాయులు కిషోర్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## నషా ముక్తి భారత్ నిర్మూలనపై విద్యార్థుల "ప్రతిజ్ఞ"

### -మేడిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు



**రాయికల్ పట్టణం,నవంబర్ 18, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల మేడిపల్లి విద్యార్థిని విద్యార్థులతో కేంద్ర ప్రభుత్వ నషా ముక్తి భారత్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉదయం 10 గంటలకు డ్రగ్స్ నిర్మూలన పై ప్రతిజ్ఞ చేసారు ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ రమేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు అనేది ఇప్పటి నుండే మొదలవుతుందని నషా వస్తువులు మాధక ద్రవ్యాలు సిగరెట్స్ తాగవద్దని మీరు తవ్వుతున్న పునాది నుండి ఇలు కట్టేంతవరకు అది మీ బాధ్యతనే అంటే ఇల్లు అనే సందర్భం మీకెందుకు చెప్తున్నాను అంటే ఇల్లు ఎలా ఉంటదో మన బాధ్యతలు కూడా అలా ఉంటాయని ఎలా ఇల్లు నిర్మిస్తామో అలాగే పునాది బెటు కట్టడం గొడా లేపడం స్లాబ్ వేయడం అలా ఉంటది మన చదువు అందుకే చెడు వేసనాల పోవద్దు మీ మంచి భవిష్యత్తును కాపాడు కోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రమేష్ బాబు లెక్చరర్స్ అనీష్ విశ్వ ప్రసాద్ సాయి కృష్ణ రాంబాబు జ్ఞానేశ్వర్ లక్ష్మణ్ రాజు నాగేశ్వరి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా సత్యసాయి బాబా 100వ జన్మదిన వేడుకలు



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 18 (రిపబ్లిక్ న్యూస్)**
సత్యసాయి బాబా సేవ సమితి కన్వీనర్ వాసుదేవరావుప్రకారం, ఈనెల 19 నుండి 23వ తేదీ వరకు నందిగామ పట్టణంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100వ జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించ బడుతున్నాయి. మంగళవారం సాయంత్రం నందిగామ సత్యసాయిబాబా మందిరంలో జరిగిన విలేకరులసమావేశంలో, వాసుదేవరావు తెలిపారు:వేడుకల్లో సత్యసాయి బాబాకు నిత్య పూజలు మరియు సామాజిక సేవా కార్యక్రమాలు విస్తృతంగా జరుగుతున్నాయి.జన్మదిన వేడుకల్లో ముఖ్య అతిథులుగా విజయవాడ పార్లమెంట్ అధ్యక్షులు కేశినేని చిన్ని, మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, మరియు నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. పేదలకు, పట్టణ ప్రజలకు భారీ ఎత్తున అన్నదానం కూడా ఏర్పాటు చేయబడుతుంది.పర్యావరణ పరిరక్షణ కోసం కాలుష్య రహిత సమాజం కోసం సత్య సాయి జ్యూట్ బాక్స్ వర్క్స్ ప్రత్యేకంగా తయారుచేసి శిక్షణలు అందిస్తున్నారు.వాసుదేవరావు వివరాలప్రకారం, ఈ వేడుకలు భగవాన్ సత్యసాయి బాబా స్మరణార్థం, సార్వజనీన సేవా కార్యక్రమా లతో ఘనంగా జరగనున్నాయి.

# ఘనంగా రాయలసీమ 97వ ఆత్మగౌరవ దినోత్సవం.



**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 18, (రిపబ్లిక్ న్యూస్)**
మంగళవారం,విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేపించి , రాయలసీమ తల్లికి పూలమాలలు వేసిన రాయలసీమ ఉద్యమ యువ నాయకులు రామినేని రాజునాయుడు , రవీంద్రనాధ్ , షేక్ రియాజ్ , నాగసారి సుంకన్న.
నంద్యాల పట్టణంలోని ఎస్.వి డిగ్రీకాలేజీలో 97వ రాయలసీమ నామకరణ ఆత్మగౌరవ దినోత్సవం సందర్భంగా విద్యార్థుల సమక్షంలో మంగళవారం రాయలసీమ ఉద్యమ నాయకులు రామినేని రాజునాయుడు , రవీంద్రనాధ్ , షేక్ రియాజ్ , నాగసారి సుంకన్న కేక్ కట్ చేపించి , రాయలసీమ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎస్.వి డిగ్రీకాలేజీ ప్రిన్సిపల్ మునిశేఖర్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. సందర్భంగా రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ (ఆర్వీఎఫ్) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు రామినేని రాజునాయుడు , ఆర్వీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీంద్రనాధ్ , డెమొక్రటిక్ విద్యార్థి,యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ రియాజ్ , నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ ఎన్.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగసారి సుంకన్నలు మాట్లాడుతూ 1928 నవంబరు 17%-%18 తేదీల్లో నంద్యాలలో జరిగిన ఆంధ్రమహాసభలో "దత్తమండలం"కు బదులుగా "రాయలసీమ" అనే పేరును ప్రతిపాదించడం చారిత్రక ఘట్టంగా నిలిచిందన్నారు. 1928 నవంబరు 18 ఉదయం జరిగిన ప్రథమ దత్తమండల సమావేశంలో అనంతపురం కాలేజీ అధ్యాపకుడు చిలుకూరి నారాయణరావు ఈ ప్రాంతానికి



"రాయలసీమ" అనే పేరు మరింత గౌరవప్రదమని ప్రతిపాదించారు.
సెప్టెంబర్ 8, 1928న ఆయన రచించిన "దత్త" గేయంలో ఈ నేల దత్త కాదు, మహత్తమమైన సీమ అని వర్ణించారు. చరిత్రలో "రాయలసీమ" అనే పదం మొదటగా మట్ల అనంత భూపాలుడి ఆస్థానంలోని అభిషిక్తరాఘవీయంకావ్యంలో కనిపించినట్లు తెలియజేశారన్నారు. సీమ వాసులు ఏకగ్రీవంగా ఆమోదించడంతో ప్రాంతానికి శాశ్వతంగా 'రాయలసీమ' అనే పేరు ఏర్పడిందన్నారు.ఈ పేరు ప్రచారంలోకి రావడానికి పప్పూరు రామచార్యులు తన పత్రిక శ్రీ సాధన ద్వారా టాగ్లైన్ వాయిస్ ఆఫ్ ద రాయలసీమగా ప్రధాన పాత్ర పోషించారన్నారు. రాయలసీమ హక్కుల కోసం నీళ్లు నిధులు నియామకలకై పోరాటం కొనసాగుతుందని అన్నారు.

# పత్తి రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలి

## సిపిఐ పార్టీ డిమాండ్

**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 18, (రిపబ్లిక్ న్యూస్)**
మంగళవారం రైతులకు మద్దతు ధర ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి సుమాల మునేప్పా ఏపీ రైతు సంఘం కర్నూలు జిల్లా సహాయ కార్యదర్శి దంభోళం శ్రీనివాసరావు డిమాండ్ చేశారు,ఈనెల 18 19 తేదీల్లో పత్తి రైతుల రాష్ట్ర సదస్సు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆదోనిలో జరుగుతున్న సందర్భంలో కర్నూలు నుండి బయలుదేరిన నాయకులు పెంచికలపాడు దగ్గర సిసిఐ కేంద్రాన్ని పరిశీలించడం జరిగింది ఆ సందర్భంగా పత్తి రైతులను వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది, ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కర్నూలు జిల్లా సహాయ కార్యదర్శి సుమాల మునేప్పా ఏపీ రైతు సంఘం కర్నూలు జిల్లా సహాయ కార్యదర్శి దంభోళం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ సంవత్సరం పత్తి పంట విత్తుకోవడం జరిగిందని ఆ సందర్భంగా పత్తి బాగా వస్తది వస్తే అప్పుడు తీర్చుకోవచ్చు ఆడపిల్లల పెళ్లిలు చేయొచ్చు అనుకున్న సందర్భంలో అధికవర్షాల వల్ల గులాబీ రంగు పురుగు వల్ల పంట దెబ్బతిన్నదని ఒక ఎకరా పత్తి పండించడానికి రైతుకు ?80.000 దాకా ఖర్చు అవుతుందని కానీ దానికి తగ్గట్టుగా దిగుబడి రావటం లేదని ఒక ఎకరాకు సుమారు 12 క్వింటాళ్ల దిగుబడి రావాల్సిన పత్తి కేవలం నాలుగైదు క్వింటలు మాత్రమే వస్తున్నదిఅని దీనిని మార్కెట్లో వ్యాపారస్తులు హేమ శాతం ఎక్కువ ఉందని పత్తి కలర్ అని బొగ్గ ఉందని అది



ఉందని ఇది ఉందని అతి చిన్న లోపాలు చూపించి తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు సిసిఐ ద్వారా కొనుగోలు చేసే ధర ఎనిమిది వేల రూపాయలు ఏమాత్రం సరిపోవడం లేదు కనీసం ఒక క్వింటారు. 12000 ప్రకారం ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతు సంఘం డిమాండ్ చేస్తుందని మరియు సిసిఐ అధికారులు తేమ శాతం ఎక్కువ ఉందనే పేరుతో పత్తిని కొనడం లేదు వెనక్కు పంపుతున్నార సందర్భాలు చాలా ఉన్నాయి అని దీనివల్ల రైతులు చాలాఇబ్బంది పడుతున్నారు వెనక్కి పోయి మళ్ళీ వచ్చి అమ్ముకున్న డబ్బులు ఏ మాత్రం రైతుకు లాభా సాటిగా లేకపోవడంతో పాటు నష్టంగా జరుగుతున్నది అదే సందర్భంలో పత్తి రైతుకు కూలీలఖర్చులు, వ్యవసాయానికి పెట్టుబడి చాలాపెరిగిపోయిందని ఈ విధంగా రైతులు పంటలను పండించలేని పరిస్థితి ఏర్పడిందిఅని అంతేగాక పత్తి తీయటానికి ఒక కిలోకి 15 రూపాయలు దాకా కూలీలు డిమాండ్ చేస్తున్నారు కావున జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పత్తి తీసే కూలీలను ప్రభుత్వమే భరించాలని రైతు సంఘం డిమాండ్ చేస్తుందని అంతేకాక రైతులు పండించిన పంటలను పత్తి ఇతర పంటలను మార్కెట్కు తీసుకురావడానికి అయ్యే (రవాణా) ట్రాన్స్పోర్ట్ ఖర్చు కూడా ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు అన్ని రకాల పంటలు ఈ సంవత్సరం పూర్తిగా దెబ్బతిన్నాయి అని అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు ఒక ఎకరాకు 50 వేల రూపాయలు చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారుఅలాగే డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని డిమాండ్ చేశారు అలాగే అన్నదాత సుఖీభవ డబ్బులు ఇంత వరకు పూర్తిగా ఇవ్వలేదు కావున తక్షణమే అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఇచ్చే డబ్బును పెంచాలని రైతు సంఘం డిమాండ్ చేస్తు వ్యవసాయాన్ని లాభదాయకంగా తీసుకుపోవాలని అన్నారు

# మహా వైభవంగా లక్ష బిల్వార్చన

### - 121 రుద్ర మంత్రాలతో మహా రుద్రాభిషేకం- నక్షత్ర మండలంలో అష్టోత్తర శత శంఖ పూజలు





**మహానంది, నవంబర్ 18,( రిపబ్లిక్ న్యూస్)**
మహానంది పుణ్యక్షేత్రంలో కార్తీక మాస మాస శివరాత్రి సందర్భంగా లక్ష బిల్వార్చన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు బ్రహ్మశ్రీ చెండూరి రవిశంకర్ అవధాని, ఉప ప్రధాన అర్చకులు, ముఖ్య అర్చకులు, అర్చకులు ముందుగా గోమాతకు ప్రత్యేక పూజలు చేశారు. దాతలు డాక్టర్ గడ్డం. రామకృష్ణారెడ్డి దంపతులకు ఆలయ అధికారులు స్వాగతం పలికారు. గోపూజ, గణపతి పూజ, పుణ్యాహవాచనం, మహా సంకల్పం, ఋత్విక్వరుణ, దీక్షా ధారణ, అఖండ దీప స్థాపన, కలశ స్థాపనలు శాస్త్రోక్తంగా చేపట్టారు. 121 రుద్ర



మంత్రాలతో మహాన్యాస పూర్వకంగా శ్రీ మహానందీశ్వర స్వామికి మహా రుద్రాభిషేకం ఘనంగా జరిగింది. ప్రదోష కాలంలో లక్ష బిల్వార్చన పూజలు వైభవంగా చేపట్టారు.నక్షత్ర మండలంలో అష్టోత్తర శత శంఖ ఆవాహనాది ఉపచార పూజలు , కలశస్థాపన, అగ్నిప్రతిష్ఠాపన అనంతరం ఓ వైపు లక్షబిల్వార్చన మరోవైపు దీక్షాపూర్వక రుద్ర హెూమం ఏకకాలంలో జరగడం విశేషమని వేదపండితులు బ్రహ్మశ్రీ చెండూరి రవిశంకర్ అవధాని తెలిపారు. పూజా కార్యక్రమాల్లో ఆలయ సూపరింటెండెంట్ అంబటి శశిధర్ రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె







**శ్రీ సత్యసాయి పుట్టపర్తి, నవంబర్ 18, (రిపబ్లిక్ న్యూస్):**
పుట్టపర్తి విమానాశ్రయానికి విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ బాబుకు పుట్టపర్తి విమానాశ్రయంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తోపాటు మంత్రులు పయ్యావుల కేశవ్ అనగానే సత్యప్రసాద్ , సత్య కుమార్ ,సవిత ,బిజెపి నాయకులు కేంద్ర నెహ్రూ యువకేంద్రం కో ఆర్డినేటర్ సోమగుట్ట విష్ణువర్ధన్ రెడ్డి, జనసేన నాయకులు అపూర్వ స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్ బాబు కు పుష్ప గుచ్చం అందించి శాలువాతో సన్మానించారు. అంతకు ముందు ప్రపంచ క్రికెట్ స్టార్ సచిన్ టెండూల్కర్ కు పుట్టపర్తి విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,మంత్రులు , ఎమ్మెల్యేలు,

**రాత్రికి పుట్టపర్తిలోనే బస చేయనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ బాబు,మంత్రులు, ఎమ్మెల్యేలు**

బుధవారం శ్రీ సత్యసాయి శతజయంతి వేడుకల్లో ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్, మంత్రులు పయ్యావుల కేశవ్ ,అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ , సవిత, ఇతర మంత్రులు ,ఎమ్మెల్యే లు పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి , పరిటాల సునీత, కాల్వ శ్రీనివాసులు, అమిలీనేని సురేంద్రబాబు ,నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ సోమగుట్ల విష్ణువర్ధన్ రెడ్డి ,ఎంపీ లు పార్థసారథి , అంబికా లక్ష్మీనారాయణ ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పూల నాగరాజు ,ఎమ్మెల్యేలు దగ్గుపాటి వెంకట ప్రసాద్, అమిలినేని సురేంద్రబాబు, కందికుంట వెంకటప్రసాద్,ఎంఎస్ రాజు ,బండారు శ్రావణి ,ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ విజయానంద్ జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ , ఎస్పి సతీష్ కుమార్ , ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి , ఉమ్మడి జిల్లాల టిడిపి అధ్యక్షులు అంజినప్ప వెంకటశివ యాదవ్ , బిజెపి ,జనసేన ,టీడీపీ ప్రజా ప్రతినిధులు నాయకులు ఇతర మంత్రులు ,ఎమ్మెల్యేలు పాల్గొననున్నారు.

# ప్రపంచ వారసత్వ వారోత్సవాలు

**అనంతపురం ప్రతినిధి, నవంబర్ 18, (రిపబ్లిక్ న్యూస్):**



ప్రపంచ వారసత్వ వారోత్సవాలను రాష్ట్ర పురావస్తు, ప్రదర్శన శాలల శాఖ ఆధ్వర్యంలో వివిధ భాగస్వామ్య పక్షాలైన జిల్లా టూరిజం శాఖ, ఇంటెక్ చాప్టర్-1, డిస్కవర్ అనంతపురము లాంటి సంస్థలతో కలిసి జరపనున్నట్లు సహాయ సంచాలకులు స్వామి నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా వారసత్వ ప్రదర్శన, విద్యార్థులకు చిత్రలేఖనం, పోస్టర్ తయారీ, వ్యాసరచన, సూక్ష్మ కళాకృతుల తయారీ తదితర కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలియజేశారు. అందులో వారం రోజుల కార్యక్రమాలకు రూపకల్పన చేసి అందుకు సంబంధించిన వివరాలను వారు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రపంచ వారసత్వ వారోత్సవాలు నవంబర్ 19 నుండి నవంబర్ 25 వరకు 2025లో భాగంగా రాష్ట్ర పురావస్తు శాఖ నిర్వహిస్తున్నారన్నారు.

**వేడుకలు కార్యకలాపాలు వివరాలు ఇలా.....:** బుధవారం, ఉదయం 07.30 గంటల నుండి హెరిటేజ్ వాక్ - కలెక్టర్ ఆఫీస్ నుండి విక్టోరియా హాస్పిటల్ ఆర్ట్స్ కాలేజ్ - పాత జైలు టవర్ క్లాక్ పీస్ మెమోరియల్ హాల్, కోర్టు రోడ్డు పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు మ్యూజియం వరకు నిర్వహించనున్నారని తెలియజేశారు.

# ఘనంగా ప్రారంభమైన గ్రంథాలయ వారోత్సవాలు



**అనంతపురం ప్రతినిధి, నవంబర్ 18, (రిపబ్లిక్ న్యూస్):**
58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో ఐదవ రోజు మంగళవారం సాయంత్రం నగరంలోని గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా అనంతపురం డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, డి సి ఎం ఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేష్, వెంకటేశ్వర్లు డిప్యూటీ డైరెక్టర్ అడల్ట్ ఎడ్యుకేషన్, మధుసూదన్ రిటైర్డ్ కామర్స్ లెక్చరర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో గ్రంథాలయాల యొక్క ఆవశ్యకత ఎంతైనా ఉందని, ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను ఉపయోగించుకొని మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని కోరారు. సెల్ ఫోన్ చూడడం మాని పుస్తక పఠనం పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రరియన్ పి.కమ్మన్న, సహా గ్రంథాలయాధికారి డి.గోవిందు, సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ రాజు, రామాంజినమ్మ, జివిమ్ బాషా, కిరణ్, జీవన, బాలచంద్ర, ఇందిరమ్మ, ఉజ్జనేశ్వరి, శివమ్మ, శిరీషా, గంగాధర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# మారేడుమిల్లి ఎన్‌కౌంటర్‌ను ధృవీకరించిన లడ్డా

## హిడ్మా సహా ఆరుగురు మృతి చెందారని వెల్లడి

## డెడ్‌బాడీలను పోస్ట్‌మార్టమ్ కోసం రంపచోడవరం తరలింపు

రంపచోడవరం, **నవంబర్ 18 రిపబ్లిక్ న్యూస్.**
అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందారని ఏపీ ఇంటెలిజెన్స్ ఏడీజీ మహేశ్‌చంద్ర లడ్డా తెలిపారు. మంగళవారం ఉదయం 6-7 గంటల మధ్య భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయని చెప్పారు. ఎన్‌కౌంటర్ వివరాలను అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్‌తో కలిసి ఆయన వెల్లడించారు. గత రెండు రోజులుగా ఇంటెలిజెన్స్ సమాచారంతో గాలింపు చర్యలను విస్తృతంగా చేపట్టామని మహేశ్‌చంద్ర లడ్డా తెలిపారు. కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతోందని చెప్పారు. మావోయిస్టుల నుంచి వివిధ రకాలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు.మరోవైపు కృష్ణా జిల్లాతో పాటు విజయవాడ, కాకినాడలో మొత్తం 31 మంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఏడీజీ మహేశ్ చంద్ర లడ్డా తెలిపారు. వీరిలో 9 మంది కేంద్ర కమిటీ సభ్యులు ఉన్నారని వివరించారు. ఎన్÷-కౌంటర్ ప్రాంతంలో మరో ఐదుగురు మావోయిస్టులు అక్కడి నుంచి తప్పించు కున్నారని చెప్పారు. ఇటీవల మావోయిస్టులకు సహకరిస్తున్న 31 మందిని అదుపులోకి తీసుకున్నామని, ఇంకా మరో 26 మందిని అదుపులోకి తీసుకోవాల్సి ఉందని అడిషనల్ డీజీ తెలిపారు.

# ఇది అక్రమ అరెస్ట్

## వైసీపీ నేత కారుమూరి వెంకటరెడ్డి అరెస్ట్.. అంబటి రాంబాబు ఫైర్

**నవంబర్ 18 రిపబ్లిక్ న్యూస్.**



వైసీపీ అధికార ప్రతినిధి కారుమూరి వెంకటరెడ్డిని ఆంధ్రప్రదేశ్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఉదయం హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి వెళ్లిన తాడిపత్రి పోలీసులు, ఆయన్ను అదుపులోకి తీసుకుని ఏపీకి తరలించారు. మరోవైపు, ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా అరెస్ట్ చేశారని వెంకటరెడ్డి కుటుంబ సభ్యులు తెలిపారు. పోలీసుల తీరుపై ఆయన భార్య ఆవేదన వ్యక్తం చేశారు.ఈ అరెస్ట్‌పై వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్రంగా స్పందించారు. ప్రభుత్వం, పోలీసుల వైఖరిపై ఆయన మండిపడ్డారు. వెంకటరెడ్డిని ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అక్రమంగా అరెస్ట్ చేశారని ఆరోపించారు. "ఆయనను తాడిపత్రికి తీసుకెళ్లారని తెలిసింది. కానీ అరెస్ట్‌కు గల కారణాలను పోలీసులు వెల్లడించకపోవడం దారుణం. కేవలం కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే ఈ అరెస్ట్ జరిగింది" అని అంబటి విమర్శించారు.వెంకటరెడ్డి వ్యాఖ్యల్లో నిజం ఉందో లేదో ప్రభుత్వం పరిశీలించాలి కానీ, ఇలా అరెస్ట్ చేయడం భయంకరమైన ధోరణి అని అంబటి అన్నారు. టీటీడీ పరకామణి చోరీ కేసు విచారణకు వెళుతూ మరణించిన సీఐ సతీశ్ కుమార్ ఘటనపై మాట్లాడితే అరెస్ట్ చేస్తారా? అని ఆయన ప్రశ్నించారు.


# అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ నిధులు రైతుల ఖాతాల్లో బుధవారం జమ

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నవంబర్ 18 (రిపబ్లిక్ న్యూస్)**ఎన్టీఆర్ జిల్లా రైతుల ఖాతాల్లో బుధవారం మరోసారి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త చర్యలో నిధులు జమ కానున్నా యని జిల్లా వ్యవసాయ అధికారి డీఏఎఫ్ విజయకుమారి మంగళవారం తెలిపారు.ఈ ఏడాది తొలి విడతలో ఒక్కో రైతు ఖాతాలో రూ.7,000 జమ కాగా, రెండవ విడతలో మరో రూ.7,000 జమ అవుతుంది.అన్నదాత సుఖీభవ కింద రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒక్కో రైతుకు రూ.5,000 చెల్లింపుగా, 1,18,629 మంది రైతుల ఖాతాల్లో రూ.59.31 కోట్లు జమ కానున్నాయి. పీఎం కిసాన్ కింద రెండో విడతలో ఒక్కో రైతుకు రూ.2,000 చెల్లింపుగా, 1,02,015 మంది రైతుల ఖాతాల్లో రూ.20.40 కోట్లు జమ అవుతాయి. మొత్తం 1,18,629 మంది రైతుల ఖాతాల్లో రూ.79.72 కోట్లు జమ అవుతాయి. **ప్రత్యేక కార్యక్రమాలు:** మైలవరం నియోజకవర్గం: ఇబ్రహీంపట్నం మూలపాడు గ్రామంవిజయవాడ సెంట్రల్: కే.వి కండ్రిక పిఏసిఎస్‌జగ్గయ్యపేట: బండిపాలెం రైతు సేవ కేంద్రంనందిగామ: నందిగామ నందు గల బాబు జగ్జీవన్ రామ్ హాల్‌తిరువూరు: గంపలగూడెం ఎంఏఓ కార్యాలయంఈ కేంద్రాలలో ప్రత్యేక కార్యక్ర మాలు, మరియు జిల్లాలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో స్మార్ట్ టీవీ ద్వారా ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి ప్రసారాలు ప్రత్యక్ష ప్రసారం చేయబడతాయి.జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ ఇప్పటికే క్షేత్రస్థాయి అధికారు లకు, సిబ్బందికి టెలికాన్ఫరెన్స్ ద్వారా కార్యక్రమాల నిర్వహణ కు మార్గదర్శనం అందించారు.

# భారత్‌కు తలనొప్పిగా బంగ్లా పరిణామాలు !

**నవంబర్ 18 రిపబ్లిక్ న్యూస్.**
ఏదేశాన్ని తిన్నగా బతకనీయకుండా ఆటలాడడం అమెరికాకు అలవాటుగా మారింది. అన్ని దేశాలపైనా ఆంక్షలు విధించడం, మోయలేని సుంకాలు విధించడం, బెదిరించడం పరిపాటిగా మారింది. తాజాగా రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తే, 500 శాతం పన్నులు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరిం చారు. ప్రపంచ దేశాలన్నీ తన కనుసన్నల్లో ఉండాలన్న కోరిక అమెరికాలో బలంగా నాటుకుంటోంది. అందుకు అవసరమైన అన్ని కుయుక్తులు పన్నుతోంది. ఒక్కో దేశంలో వేలుపెడుతూ వాటిని కంట్రోల్ చేస్తోంది. ఇజ్రాయిల్‌ను అడ్డం పెట్టుకుని పాలస్తీనాపై దాడికి తెగించింది. ఇరాన్, ఖతార్‌లపైనా విరుచుకు పడింది. అలాంటి అవకాశం లేని చోట్ల రాజకీయంగా వేలుపెట్టి అక్కడున్న పాలకులను మార్చేస్తోంది. ఒక్క భారత్‌లోనే అది సాధ్యం కావడం లేదు. చైనాలో అస్సలు సాధ్యం కాదు. భారత్ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం కావడం, విభిన్న మతాలు, కులాల సమాహారం కావడంతో ఇక్కడ దాని పప్పులు ఉడకలేదు. ఇక్కడా రకరకాల ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఇటీవలి వరుస ఆందోళనలు చూస్తుంటే సిఐఎ బాగా పని చేస్తోందన్న విమర్శలు ఉన్నాయి. మన పక్కనే ఉన్న బంగ్లాదేశ్‌లో హసీనా ప్రభుత్వాన్ని గద్దె దించడంలో పరోక్షంగా అమెరికా పాత్ర ఉంది. అలాగే పాక్‌ను మరోమారు దువ్వుతున్నారు. నేపాల్‌లో గొడవలు సృష్టించారు. భారత్‌ను దెబ్బతీసేందుకు చుట్టుపక్కల దేశాల్లో అలజడులు సృష్టిస్తున్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై ఆంక్షలు విధించారు. వీసాల విషయంలో అనేక రకాల నిబంధలను పెట్టారు. బంగ్లాదేశ్‌నే తీసుకుంటే అక్కడా అలజడుల వెనక అమెరికా హస్తం ఉందని అంతర్జాతీయ నిపుణులు ఆరోపిస్తున్నారు. ఇతరదేశాల్లో వేలు పెట్టడం వల్ల తాము చాలా నష్టపోయామని అమెరికా ఇంటిలిజెన్స్ చీఫ్ తులసీగబ్బార్ ఆమధ్య అంగీకరించారు. అయినా వెనకటి గుణమేల మారు అన్న చందంగా అమెరికా పరిస్థితి ఉంది. బంగాదేశ్‌లనే తీసుకుంటే అక్కడ హసీనాను గద్దె దించడం, యూనస్‌ను గద్దెనెక్కించడం చకచకా జరిగి పోయాయి. ఇప్పుడు హసీనాకు ఉరిశిక్షను కూడా విధించారు. దాదాపు రెండు దశాబ్దాల క్రితం రసాయన ఆయుధాల పేరుతో ఇరాక్‌పై దాడిచేసి అక్కడ సద్దాం హుస్సేన్ ప్రభుత్వాన్ని అమెరికా గద్దె దింపింది. అలాగే సద్దాంను విచారణ పేరుతో బంధించి ఉరితీసే వరకు నిద్రపోలేదు. సరిగ్గా ఇప్పుడు బంగ్లాదేశ్‌లో జరుగుతున్న తీరు కూడా ఇరాక్‌ను పోలివుంది. హసీనా భారత్‌కు అనుకూలంగా ఉండడాన్ని అమెరికా జీర్ణించుకోవడం లేదని అర్థం అవుతోంది. అందుకే ఆమెను పదవీచ్యుతురాలిని చేశాక భారత్‌లో ఆశ్రయం పొందారు. ఇప్పుడు బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా మరణశిక్షకు అర్హురాలని అక్కడి ట్రిబ్యునల్ నిర్ణయించింది. ముగ్గురు సభ్యుల ఈ ట్రిబ్యునల్ హసీనా ఎన్నో దుర్మార్గాలకు పాల్పడిందని ఏకరువు పెట్టింది. తనకు వ్యతిరేకంగా నిరసన చేస్తున్నవారిని కాల్చిపారేయమని ఆమె ఆదేశించారని, డ్రోన్లు, హెలికాప్టర్లు ఉపయోగించి మరీ నిరసనకారులపై మారణాయుధాలతో విరుచుకుపడమని భద్రతాబలగాలను ఒత్తిడిచేశారని న్యాయమూర్తులు తేల్చారు. అధికారంలో కొనసాగడానికి అత్యంత అమానుషంగా ప్రవర్తించా రంటూ, తీవ్రంగా





గాయపడిన నిరసనకారులను సకాలంలో ఆస్పత్రికి తరలించడానికి కూడా భద్రతాదళాలను నిరాకరించాయని న్యాయమూర్తులు ప్రకటించారు. తీర్పు ఇవ్వడంలో జాప్యం జరిగినందుకు క్షమించమని కూడా ఒక న్యాయమూర్తి అన్నారు. తీర్పు వెలువడగానే, యూనిస్ ప్రభుత్వం హసీనాను తమకు అప్పగించమని డిమాండ్ చేయడం చూస్తూనే ఉన్నాం. ట్రిబ్యునల్ తీర్పు ఎలా రాబోతున్నదో ఊహకు అందనిదేమీ కాదు. సరిగ్గా యాభైయేళ్ళక్రితం జరిగిన సైనిక కుట్రలో తండ్రి, తల్లి, ముగ్గురు సోదరులను కోల్పోయి, ఆరేళ్ళపాటు భారత్‌లో ఇందిర నీడన తలదాచుకొని, తిరిగి స్వదేశంలో కాలూని అధికారాన్ని చేజిక్కించుకున్న హసీనా గతం ఇప్పుడు అందరికీ గుర్తుకువస్తోంది. జియావుర్ రహ్మాన్ భార్య ఖలీదాజియామీద అలుపెరగని, సాహసోపేత పోరాటాలు చేశారు. ఇద్దరు బేగంల మధ్య సాగిన ఆధిపత్య పోరాటంలో ముజబూర్ రహ్మాన్ కుమార్తె పైచేయి సాధించారు. ఖలీదా సహా బీఎన్పీ అధినాయకుల నిర్బంధాలు, ఆ పార్టీకి అండగా ఉన్న జమాతే వంటి ఇస్లామిక్ ఛాందసశక్తులను అధికారికంగానూ, అనధికారికగానూ హసీనా చీల్చిచెండాడారు. హసీనా పాలనలో బంగ్లాదేశ్ వేగంగా వృద్ధిచెందింది. మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు పూర్తయ్యాయి, పేదరిక నిర్మూలనలోనూ మంచిపేరు తెచ్చుకుంది. తనకు వ్యతిరేకంగా సాగిన విద్యార్థి ఉద్యమంపట్ల హసీనా నిర్దయగా వ్యవహరించారన్నదీ వాస్తవమే. ఆ తరువాత ఆమె దిగివచ్చినా, అప్పటికే పరిస్థితి చేజారింది. రిజర్వేషన్ వ్యతిరేక ఉద్యమం తన లక్ష్యాన్ని సాధించు కున్న తరువాత నిజానికి చల్లారినా, స్వల్పకాలంలోనే తిరిగి రాజుకోవడం వెనుక జమాత్ ఇస్లామీ, బీఎన్పీ ఉండటంతో ఆమె కఠినంగా వ్యవహరించాల్సి వచ్చిందని అంటారు. పాకిస్థాన్ ఒత్తిడి కారణంగా అమెరికా, దాని మిత్రదేశాలు కొన్ని ఆమెకు పూర్తి వ్యతిరేకంగా వ్యహరించాయి. ఆమె ఢిల్లీ పారిపోయి వచ్చిన తరువాత, బంగ్లాదేశ్‌లో అప్పటినుంచి ఇప్పటివరకూ సాగిన పరిణామాలన్నీ ఆమె పట్ల ఏయే శక్తులు ఏ లక్ష్యాల సాధనకోసం కత్తికట్టాయో తెలియచెబుతాయి. గృహనిర్బంధంలో ఉన్న ఖలీదా విదేశీ చికిత్సతో ఎన్నికలకు సిద్ధపడటం, వేలాదిమంది జమాత్ యోధులు జైళ్ళ నుంచి బయటకు రావడం, ముజబూర్ రహ్మాన్ విగ్రహాలను మాత్రమే కాదు, ఆయన ఆధ్వర్యంలో సాగిన విముక్తి పోరాటాన్ని సైతం చరిత్ర నుంచి చెరిపేసి, అప్పట్లో ఊచకోతకోసిన పాకిస్థాన్‌ను ఘనంగా ఊరేగించడం చూస్తూనే ఉన్నాం. ఓ రకంగా పాకిస్థాన్ ఈ వ్యవహారంలో కీలక పాత్ర పోషించిది. ఇలా భారత్‌కు వ్యతిరేకంగా పాక్‌ను, బంగ్లాదేశ్‌ను ఎగదోయడం వెనక ఎవరున్నారన్నది వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఇప్పటికే పలుమార్లు ఆమె అప్పగిం చాలని యూనిస్ ప్రభుత్వం కోరుతూ వచ్చింది. ఇప్పుడు ఉరిశిక్ష విధించారు. కనుక భారత్ మీద ఒత్తిడి పెంచేందుకు ఇప్పుడు మరో ఆయుధం చేతికి అందివచ్చింది. ఇదంతా పెద్దన్న ఆడిస్తున్న నాటకమని తెలుసుకోవడానికి పెద్దగా తెలివి తేటలు అక్కర్లేదు.